

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

ఆదివారం 16 నవంబరు 2025 పేజీలు 8


# సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆశయాలతో యువతరం ముందుకు సాగాలి



**- సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి ఉత్సవ వేడుకల జిల్లాస్థాయి ఐక్యత పాదయాత్ర విజయవంతం**
**- ఎంపీ డాక్టర్ పార్మాత్ జయంత్ సింగ్**

**నాగర్‌కర్నూల్, సూర్యన్యూస్:** దేశ ఐక్యతను ప్రతిబింబించేలా కృషి చేసిన మహనీయుడు సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆశయాలకు అనుగుణంగా నీటి యువతరం ముందుకు సాగాలి, ఎంపీ డాక్టర్ పార్మాత్ జయంత్ సింగ్, అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుడు భారత తొలి ఉప ప్రధానిగా, హోమ్ మంత్రిగా దేశ స్వాతంత్ర్యానంతరం స్వదేశీ సంస్థాలను భారత యూనియన్‌లో విలీనం చేసిన ఉక్కు మనిషి, బర్డోలీ వీరుడు, ఇండియన్ బిస్మార్క్‌గా పేరు పొందిన వారు సర్దార్ వల్లభాయ్ పటేల్ ఈ మహనీయుని ఆశయాలను నేటితరం యువత ఆదర్శంగా తీసుకోవాలని గుజరాత్ రాజ్యసభ సభ్యుడు డాక్టర్ పార్మాత్ జయంత్ సింగ్, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, నాగర్ కర్నూల్ శాసనసభ్యులు డాక్టర్ కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి జిల్లా యువతకు పిలుపునిచ్చారు. శనివారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో దేశ సమైక్యతకు ప్రతీకగా నిలిచిన ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ ఏ జయంతిని సందర్భంగా ఐక్యత మార్చ్ ఘనంగా నిర్వహించారు. కేంద్ర యువజన, క్రీడా మంత్రిత్వ శాఖ, మేరా యువభారత్, జిల్లా యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జిల్లా స్థాయి యూనిటీ మార్చ్ పాదయాత్ర కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా గుజరాత్ ఎంపీ డాక్టర్ పార్మాత్ జయంత్ సింగ్, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, నాగర్ కర్నూల్ శాసనసభ్యులు డాక్టర్ కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి హాజరయ్యారు. కార్యక్రమాన్ని జ్యోతి ప్రచురణలో చేసి ప్రారంభించారు. సర్దార్ వల్లభాయ్ పటేల్, బిర్సా ముండా చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పిం చారు. నాగర్ కర్నూలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానం నుండి అంబేద్కర్ విగ్రహం గుండా గాంధీ పార్క్ వరకు ఈ పాదయాత్ర సాగింది. జిల్లాస్థాయి పాదయాత్ర కార్యక్రమాన్ని ముఖ్యఅతిథులు జెండా ఊపి ప్రారంభించారు.





● ఎంపీ డాక్టర్ పార్మాత్ జయంత్ సింగ్, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి అదనపు ఎస్పీ వెంకటేశ్వర్లు,వివిధ శాఖల జిల్లా అధికారులు, విద్యార్థులు, యువజన సంఘాల ప్రతినిధులు భారీగా పాల్గొన్నారు. వందే మాతరం, 'జైహింద్' నినాదాలతో నాగర్ కర్నూల్ పట్టణ కేంద్రం మార్మోగింది. ఈ సందర్భంగా గుజరాత్ రాజ్యసభ సభ్యులు, దేశ స్థాయి నుండి నాగర్ కర్నూల్ జిల్లాకు కేటాయించిన 150 యూనిటీ మార్చ్ పాదయాత్ర ముఖ్యఅతిథి డాక్టర్ పార్మాత్ జయంత్ సింగ్ విద్యార్థులు యువతను ఉద్దేశించి మాట్లాడుతూ నేడు త్రివేణి సంగమం లాంటి కార్యక్రమాలను నిర్వహించుకుంటున్నామని, 150 వ సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి ఉత్సవాలు, గిరిజన ఆదివాసీల ఆరాధ్య దైవం బిర్సా ముండా 150 జయంతి ఉత్సవాలు, వందేమాతర గీతం 150 ఏళ్ల పూర్తి చేసుకున్న రచన కార్యక్రమాలను నిర్వహించుకుంటున్నట్లు ఆయన తెలిపారు.

● కేంద్ర ప్రభుత్వం యువతలో దేశభక్తి పెంపొందించేందుకు 'ఏక్ భారత్ ఆత్మనిర్భర్ భారత్' భాగంగా ఐక్యత మార్చ్ నిర్వహించినట్లు ఆయన తెలిపారు. దేశ సమైక్యత వెనుక ఉన్న మహనీయుల త్యాగాలను స్మరించుకోవడం ప్రతి భారత పౌరుని బాధ్యత అని పేర్కొన్నారు. తాను సర్దార్ వల్లభాయ్ పటేల్ జన్మించిన స్థానం గుజరాత్ రాష్ట్రం నుంచి రావడం జరిగిందని, సర్దార్ వల్లభాయ్ పటేల్ దేశ ఐక్యతకు కృషి చేశారని దేశ ప్రధాని నరేంద్ర మోడీ దేశ ప్రజల హృదయాలను ఏకం చేయాలని ఆలోచనతో దేశవ్యాప్తంగా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ దూర దృష్టితో ఆలోచన చేసి ఇండియన్ సర్వీసెస్ అధికార వ్యవస్థను ఏర్పాటు చేయడం వల్లనే నేడు ఐఏఎస్‌లు, ఐపీఎస్‌లు దేశ సమైక్యత అభివృద్ధికి నాంది పలుకుతున్నారని అధికారులకు స్వేచ్ఛ అందించి, ప్రజలకు నిష్పక్షపాతంగా వ్యవహరించేలా నిర్వహించేందుకు ఆనాడు సర్దార్ వల్లభాయ్ పటేల్ తీసుకు వచ్చిన వ్యవస్థ అని ఆయన గుర్తు చేశారు. నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్ మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్

మిగతా 2లో

## నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

**- మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి**



**కొల్లాపూర్/కోడేరు, సూర్య న్యూస్ :** బ్లాస్టింగ్ తెగులు వచ్చిన వరి పంట పొలాలను శనివారం మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి పరిశీలించారు. చిన్నంబావి మండలం అయ్యవారిపల్లి, వెల్టూరు , చిన్నమారు, పెద్దమరూర్, కొప్పునూరు గ్రామాల లోని వరి పంటకు బ్లాస్టింగ్ తెగులు సోకడంతో అట్టి గ్రామాల రైతుల పంట పొలాలను మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి పరిశీలించారు. పంట నష్టం జరిగిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈ సంవత్సరం కురిసిన భారీ వర్షాల కారణంగా కొల్లాపూర్ నియోజక వర్గంలో చాలా చోట్ల వరిపైర్లకు బ్లాస్టింగ్ తెగుళ్లు సోకి విపరీతంగా పంటనష్టం జరిగిందన్నారు. ప్రభుత్వం తక్షణమే ఉన్నతాధికారులతో సర్వే చేయించి నష్టపోయిన రైతులను గుర్తించి ఆర్థికంగా ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, రైతులు తదితరులు ఉన్నారు.

## మహిళలు ఆర్థికంగా ఎదగడానికి సెట్విన్ శిక్షణ కేంద్రాలు దోహద పడతాయి

**- 290 మందికి స్టడీ మెటీరియల్ అందజేసిన ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి**



**జడ్చర్ల సూర్యన్యూస్:** మహిళలు ఆర్థికంగా, సామాజికంగా ముందుకు రావడానికి సెట్విన్ వంటి శిక్షణ కేంద్రాలు కీలకపాత్ర పోషిస్తున్నాయని జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి అన్నారు. శనివారం జడ్చర్ల మున్సిపాలిటీలోని జౌకి నగర్ సెట్విన్ శిక్షణ కేంద్రంలో శిక్షణ పొందుతున్న టైలరింగ్, బ్యూటీషియన్, కంప్యూటర్ కోర్సులకు సంబంధించిన290 మంది మహిళా అభ్యర్థులను ప్రోత్సహిస్తూ స్టడీమెటీరియల్‌ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శిక్షణ పొందుతున్న యువత, మహిళలు స్వయం ఉపాధి అవకాశాలను పొందేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న సంక్షేమ చర్యలు, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. మహిళలు ఆర్థికంగా, సామాజికంగా ముందుకు రావడానికి సెట్విన్ వంటి శిక్షణ కేంద్రాలు కీలకపాత్ర పోషిస్తున్నాయని

మిగతా 2లో

## 2025-26 ధాన్యము కేటాయింపుకు బ్యాంక్ గ్యారంటీ తప్పనిసరి

**- జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి**



**మహబూబ్‌నగర్, సూర్యప్రతినిధి:** జిల్లాలోఖరీఫ్ 2025-26లో పాల్గొనుటకు రైస్ మిల్లర్స్ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం మిల్లింగ్ కెపాసిటీలో 10 శాతం బ్యాంక్ గ్యారంటీ తో పాటు అగ్రిమెంట్ తప్పనిసరిగా చేసుకోవాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి మిల్లర్లకు సూచించారు శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయం వి.సి.కాన్ఫరెన్స్ హాల్‌లో రైస్‌మిల్లర్లతో సమావేశం నిర్వహించారు జిల్లాలో 92 రైస్ మిల్లుల జాబితా కు గాను 3 నెలలుగా కేవలం 42. రైస్ మిల్లర్ లు మాత్రమే నామ మాత్రం బ్యాంక్ గ్యారంటీ సమర్పించారని అధికారులు వివరించారు మిల్లింగ్ కెపాసిటీలో 10 శాతం బ్యాంక్ గ్యారంటీ అంద చేయాలని సమావేశాల ద్వారా విజ్ఞప్తి చేయడం జరిగిందని తెలిపారు బ్యాంక్ గ్యారంటీ సమర్పించిన వారికి అందుకు ధాన్యము కేటాయింపులు జరిపినట్లు తెలిపారు. మిగత మిల్లర్స్ తప్పని సరిగా ప్రభుత్వం ఆదేశాల ప్రకారం మిల్లింగ్ కెపాసిటీలో పదిశాతం బ్యాంక్ గ్యారంటీ తప్పకుండ ఇవ్వాలని మిల్లర్స్ సమావేశంలో జిల్లా కలెక్టర్ ఆదేశించారు బ్యాంక్ గ్యారంటీ ఇవ్వని మిల్లులకు

మిగతా 2లో

## ఓపెన్ వర్సిటీ తరగతులు ప్రారంభం

**మహబూబ్‌నగర్ సూర్యన్యూస్:** మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ అటానమస్ కళాశాలలో ప్రథమ, ద్వితీయ, తృతీయ తరగతిలో ఉన్న విద్యార్థులకు 1 ,3 మరియు 5 వ సెం విద్యార్థినిలకు ఈ రోజు నుంచి క్లాసులు ప్రారంభిస్తామని కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ అమీన ముంతాజ్ జహన్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. కోఆర్డినేటర్ డాక్టర్ చింతల కిషోర్ కుమార్ విద్యార్థులు ఇట్టి అవకాశాన్ని వినియోగించుకోవాలని విద్యార్థులకు తెలియజేశారు.

## జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఆదేశాల మేరకు ఫింగర్ ప్రింట్స్ డివైస్ తో తనిఖీలు మరికల్ ఎస్సై రాము



**మరికల్ సూర్య న్యూస్:** మరికల్ మండల కేంద్రంలో ముందస్తు నేరాల నియంత్రణలో భాగంగా దొంగతనాల నివారణనే లక్ష్యంగా పాత నేరస్తులను గుర్తించడానికి బ్లూ కోర్ట్స్ మరికల్ పోలీసులు ప్రత్యేక తనిఖీలు నిర్వహించడం జరిగిందని ఎస్ఐ రాము తెలిపారు. ఈ రోజు మరికల్ బస్టాండు, బ్యాంకుల వద్ద, ప్రధాన చౌరస్తాలలో మరికల్ పోలీసులు అకస్మికంగా ఫింగర్ ప్రింట్స్ డివైస్‌తో తనిఖీలు నిర్వహించడం జరిగింది. అనుమానాస్పదంగా సంచరిస్తున్న వ్యక్తులను తగిన రీతిలో పరిశీలించి ఆధునిక సాంకేతికతను వినియోగిస్తూ ఫింగర్ ప్రింట్ డివైస్ తో అనుమానిత వ్యక్తుల వేలిముద్రలు సేకరించి క్రిమినల్ రికార్డులతో సరి పోల్చారు. పౌరులు ఎటువంటి అనుమానాస్పద వ్యక్తులు గమనించిన వెంటనే లోకల్ పోలీసులకు లేదా డయల్ 100 కి సమాచారం ఇవ్వాలని పోలీసులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## మహిళలు ఆర్థికంగా ఎదగడానికి సెట్విన్ శిక్షణ కేంద్రాలు దోహద పడతాయి

(మొదటిపేజీ తరువాయి)

పేర్కొన్నారు. అభ్యర్థులు క్రమశిక్షణతో శిక్షణలో పాల్గొని, నేర్చుకున్న నైపుణ్యాలను ఉపాధి రూపంలో మలుచుకోవాలని సూచించారు. భవిష్యత్తులో మరిన్ని శిక్షణ కార్యక్రమాలను జిల్లాల్లో ప్రారంభించేందుకు కృషి చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోనేటి పుష్పలత, నర్సింహులు ,అధికారులు, సెట్విన్ శిక్షకులు, కాంగ్రెస్ నాయకులు, మహిళా అభ్యర్థులు పాల్గొన్నారు.


## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి మరొకరికి తీవ్ర గాయాలు





**కల్వకుర్తి సూర్య న్యూస్ :** కల్వకుర్తి మండల పరిధిలోని నాగర్ కర్నూల్ కల్వకుర్తి ప్రధాన రహదారి తుర్కలపల్లి గేటు సమీపంలో శనివారం సాయంత్రం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందారు. మరొకరికి తీవ్రగాయాలయ్యాయి. గ్రామస్తులు తెలిపిన వివరాలు.. కల్వకుర్తి మండలంలోని బెక్కెర గ్రామానికి చెందిన కృష్ణారెడ్డి, శ్యామ్ సుందర్ రెడ్డి ఇద్దరు వ్యక్తులు ద్విచక్ర వాహనంపై కల్వకుర్తి వైపు వస్తుండగా కల్వకుర్తి నుండి ఎదురుగా వస్తున్న గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టడంతో ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయని తెలిపారు. వెంటనే వారిని కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా మెరుగైన వైద్యం కోసం హైదరాబాదుకు తరలిస్తుండగా మార్గమధ్యలోనే కృష్ణారెడ్డి మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. ఈ ఘటనపై ఎలాంటి ఫిర్యాదు అందలేదని ఎస్సై మాధవరెడ్డి పేర్కొన్నారు.

## 20న పీడీఎస్ యూ జిల్లా 16వ మహాసభలు




**పాలమూరు సూర్య న్యూస్:** విద్యార్థి హక్కుల సాధనకు, శాస్త్రీయ విద్యా వ్యవస్థ పరిరక్షణకు, సమాన విద్య కోసం పోరాడుతున్న పిడిఎస్ యూ మహబూబ్నగర్ జిల్లా 16వ మహాసభలను ఈనెల 20న జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్నామని ఆ సంఘం రాష్ట్ర సహాయకార్యదర్శి సాయికుమార్ తెలిపారు. శనివారం జరిగిన మహబూబ్‌నగర్ కమిటీ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. పిడిఎస్ యూ జిల్లా అధ్యక్షులు మారుతి అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా ప్రధానకార్యదర్శి సీతారాం, జిల్లా నాయకులు బన్నీ,నందిని,వినోద్ లోకేష్ పాల్గొన్నారు.

## 2025-26 ధాన్యము కేటాయింపుకు బ్యాంక్ గ్యారంటీ తప్పనిసరి

(మొదటిపేజీ తరువాయి)

ఎలాంటి పరిస్థితిలో ధాన్యం కేటాయింపు జరగదని కలెక్టర్ స్పష్టంచేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మధుసూదన్ నాయక్, జిల్లా పౌర సరఫరాల అధికారి గంప శ్రీనివాస్, ఎన్ఫోర్స్మెంట్ డిప్యూటీ తహసీల్దార్లు, జిల్లా రైస్ మిల్లుల అధ్యక్షులు అశోక్, జిల్లాలోని రైస్ మిల్లర్స్ సమావేశంలో పాల్గొన్నారు.

## సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆశయాలతో యువతరం ముందుకు సాగాలి

(మొదటిపేజీ తరువాయి)

దేశ సమైక్యతకు ప్రతీక. 536 సంస్థానాలను ఏకం చేసి అఖండ భారతావనిని నిర్మించిన మహనీయుడు అని, హైదరాబాద్ సంస్థానం విలీనంలో కూడా ఆయన పాత్ర అమూల్యం అని అన్నారు. నేడు తెలంగాణ రాష్ట్రంగా విరజిల్లుతుందని కలెక్టర్ తెలిపారు. సర్దార్ పటేల్ సేవలు దేశ ఏకతకు ఆదర్శం. ఆయన ఆలోచనలు నేటి తరానికి మార్గదర్శకం అని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. యువత ఆయన స్ఫూర్తిని ఆచరణలో పెట్టి దేశ సేవలో ముందుండాలని కలెక్టర్ బాధావత్ సంతోష్ ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. నాగర్‌కర్నూల్ శాసనసభ్యులు డాక్టర్ కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధులు మహనీయుల ఆశయాలకు అనుగుణంగా యువతరం, విద్యార్థులు ముందుకు సాగాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ దేశ సమైక్యతకు అనేక రకాల పోరాటాలను నిర్వహించిన వ్యక్తి అని, అలాంటి మహనీయునికి గుజరాత్ రాష్ట్రంలో ఏర్పాటుచేసిన ఐక్యతా విగ్రహాన్ని ఇటీవలే తాను సందర్శించానని అద్భుతమైన విగ్రహాన్ని ఏర్పాటు చేసిన భారత ప్రభుత్వం, ప్రధాని నరేంద్ర మోడీకి ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. మహనీయుల స్ఫూర్తితోనే యువత ముందుకు వచ్చేలా తమ ఆలోచనలను ఆశయాలను ఆచరణలోకి తీసుకోవాలని ఎమ్మెల్యే ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

- విద్యార్థులు యువతతో దేశ ఐక్యత సమగ్రత మరియు భద్రతను కాపాడటానికి కృషి చేస్తానని రాష్ట్రీయ ఏక్తా దివాస్ ప్రతిజ్ఞను చేయించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా యూత్ అధికారి కోట నాయక్, జిల్లా యువజన సర్వీసుల అధికారి సీతారాం నాయక్, జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్, ఇంటర్మీడియట్ నోడల్ అధికారి వెంకటరమణ, డిఎంహెచ్వో రవి నాయక్, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి జ్ఞాన శేఖర్, వివిధ శాఖల అధికారులు, ఇతర ప్రజాప్రతినిధులు, యువత, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వచ్చే ఏడాది మఖ్తల్ లోనే రాష్ట్ర స్థాయి అండర్ 14 క్రికెట్ ఎంపికలు

### - మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి చొరవతో ప్రస్తుతం ఉమ్మడి జిల్లా స్థాయి అండర్ 14 ఎంపికలు



**మక్తల్ సూర్యన్యూస్:** తెలంగాణ రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి ప్రత్యేక చొరవతో.. మఖ్తల్ పట్టణంలోని మినీ స్టేడియంలో అండర్ 14 బాలుర క్రికెట్ స్కూల్ గేమ్స్ క్రీడాకారుల ఎంపికను జిల్లా క్రీడల యువజన శాఖఅధికారి వెంకటేష్ శెట్టి, ఎంఈఓ అమిరుద్దీన్, లక్ష్మీనారాయణ, కట్టా సురేష్ గుప్తా, కొల్ల వెంకటేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ... మంత్రి వాకిటి శ్రీహరి ప్రత్యేక చొరవతోనే మక్తల్ పట్టణంలో... ఉమ్మడి జిల్లా స్థాయి అండర్ 14 బాలుర స్కూల్ క్రికెట్ గేమ్స్ క్రీడాకారుల ఎంపిక చేపడుతున్నామని, 80 మంది బాలురు హాజరు కాగా అందులో నుంచి ఉమ్మడి జిల్లా అండర్ 14 జట్టుకు 20 మందిని ఎంపిక చేస్తామని, పూర్తి పారదర్శకంగా, ఎలాంటి పైరవీలకు తావు లేకుండా ప్రతిభకు పట్టం కట్టేలా ఎంపికలు ఉంటాయని అన్నారు. రాష్ట్రస్థాయి ఎంపికలను సైతం మక్తల్ లో నిర్వహించాలని మంత్రి వాకిటి శ్రీహరి సూచించగా... అందుకు మూడుక్రీడా మైదానాలు అవసరమవుతాయని, ప్రస్తుత మఖ్తల్ లో అందుబాటులో లేనందున.. వచ్చే ఏడాది కచ్చితంగా మూడు క్రీడా మైదానాలను అందుబాటులోకి తీసుకొచ్చి రాష్ట్రస్థాయి ఎంపికలను మక్తల్ పట్టణంలో నిర్వహించేలా చర్యలు చేపడతామని చెప్పామని డీవైఎస్ వో అన్నారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు శాలంబిన్ ఉమర్, రహీం పటేల్, ఆదర్శ వెంకటేష్, పలీ, పీఈటీలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మత్స్య కార్మిక సంఘం రాష్ట్ర మహాసభల పోస్టర్ విడుదల

### - వనపర్తి జిల్లా అధ్యక్షుడు గొడుగు బాలయ్య



**పెబ్బేరు సూర్య న్యూస్ :** వనపర్తి జిల్లా మత్స్యకారులు మత్స్య కార్మిక సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పెబ్బేరులోని మత్స్యపారి శ్రామిక సహకార సంఘం భవనం దగ్గర శనివారం రోజు కరీంనగర్లో జరిగే మత్స్య కారులు మత్స్య కార్మిక సంఘం నాల్గవ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ పోస్టర్ విడుదల చేయడమైనది. మత్స్య కారుల మత్స్య కార్మిక సంఘం. జిల్లా అధ్యక్షులు గొడుగు బాలయ్య మాట్లాడుతూ మత్స్యకారులు ఎదుర్కొంటున్న సమస్యలపై రాష్ట్ర మహాసభలో చర్చించి సమస్యల పరిష్కారం కోసం తగు నిర్ణయాలు రాష్ట్ర కమిటీ తీసుకుంటుందని అందుకు అనుగుణంగా నవంబర్ 25న జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరారు. ఈ ఆర్థిక సంవత్సరం వర్షాకాలం పూర్తి అయిపోయిన కూడా ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారులకు చేప పిల్లలు పంపిణీ చేయలేదు అటు నగదు బదిలీ కూడా చేయలేదు దాంతో రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారులను విస్మరించినట్లు అయింది చెరువులలో చేప పిల్లలు వదిలే సమయం కూడా అయిపోయింది కావున ప్రభుత్వం ప్రతి మత్స్య సొసైటీకి నగదు బదిలీ చేయాలని డిమాండ్ చేస్తున్నాము పోస్టర్ విడుదల చేసిన కార్యక్రమంలో మత్స్యకారులు మత్స్య కార్మిక సంఘం గౌరవాధ్యక్షులు మేకల ఆంజనేయులు, నాయకులు సి.కురుమూర్తి, సి. భీముడు, కె. ఆనందు, జి. ఎల్లయ్య, సి. మహేష్, ఎస్. మనోహర్, పి. లక్ష్మయ్య, జి. పెద్దదానయ్య, కె. ఎల్లయ్య, మొగిలి, జి. భాను, ఎస్. శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

## వంద పడకల ఆసుపత్రి నిర్మాణ పనులు పరిశీలించిన ఎమ్మెల్యే




**కల్వకుర్తి సూర్య న్యూస్:** కల్వకుర్తి పట్టణంలోని డబల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద నిర్మిస్తున్న 100 పడకల ఆసుపత్రి నిర్మాణ పనులను శనివారం కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. నాణ్యతగా, త్వరితగతిన ఆసుపత్రి నిర్మాణ పనులు పూర్తిచేయాలని ఎమ్మెల్యే ఆదేశించారు, ఆయన వెంట పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ మెంబర్ ఠాకూర్ బాలాజీ సింగ్, కమిషనర్ మహమ్మద్ షేక్, నాయకులు ఆనంద్ కుమార్, సంజీవ యాదవ్, జిల్లెల్ల రాములు, రమాకాంత్ రెడ్డి, సంతు యాదవ్, సురేందర్ రెడ్డి, దున్న భాస్కర్, దున్న సురేష్, తదితరులు ఉన్నారు.

## కన్నుల పండుగగా ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశంలో ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి

**చిన్నచింతకుంట సూర్యన్యూస్:** సొంతిల్లు ఓ భరోసా మనకంటూ ఓ గూడు ఉంటే ఆ నీడన కారం రొట్టె తిన్న కూడా తృప్తిగా ఉంటుందని అసంతృప్తి అనేది ఉండదని గట్టి నమ్మకమని దేవరకద్ర నియోజక వర్గం ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి అన్నారు శనివారం చిన్నచింతకుంట మండలంలోని దమగ్నాపూర్ గ్రామంలోని తోకలి కొండారెడ్డి అదేవిధంగా కౌకుంట్ల మండలం తిరుమలపూర్ గ్రామంలో వడ్ల మంగమ్మ నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ గృహప్రవేశ కార్యక్రమంలో ఎమ్మెల్యే జియంఆర్ సతీమణి కవితమ్మ దంపతులు. పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ గృహ నిర్మాణ లబ్ధిదారులు మాట్లాడుతూ సొంతింటి కల నెరవేర్చిన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి, ఎమ్మెల్యే జియంఆర్ కు రుణపడి ఉంటామని తోకలి కొండారెడ్డి వడ్ల మంగమ్మ కుటుంబ సభ్యులు. తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే జియంఆర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లను తన చేతుల మీదుగా ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందన్నారు.పేదల సొంతింటి కలను సాకారం చేయడమే ఇందిరమ్మ ఇండ్ల లక్ష్యమని అన్నారు, గత బిఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరుతో మోసం చేసిందన్నారు. గత ప్రభుత్వంలో తిరుమలపూర్ గ్రామంలో ఒక డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కూడా ఇవ్వలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట మేరకు ఈ సంవత్సరం నియోజకవర్గానికి 3500 ఇండ్లను మంజూరు చేసిందని, ఏప్రిల్ నెలలో రెండవ విడత ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని, ఇల్లు రాలేదని ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, విడతల వారీగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని తెలియజేశారు. అంతకుముందు నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ కింద లబ్ధిదారుల కు నూతన వస్త్రాలు ఎమ్మెల్యే దంపతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవరకద్ర మార్కెట్ కమిటీ చైర్మన్ కథలప్ప మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పల్లమర్రి నరేందర్ రెడ్డి కౌకుంట్ల మండల అధ్యక్షులు రాఘవేందర్ రెడ్డి తహసిల్దారులు కే ఎల్లన్న సుందర్ రాజ్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు సురేందర్ రెడ్డి ప్రదీప్ రెడ్డి ఎద్దుల మధుసూదన్ రెడ్డి బాలకృష్ణారెడ్డి అనిల్ రెడ్డి కార్యకర్తలు పాల్గొన్నారు.

## చదువుల పండుగ కొనసాగించాలి : జిల్లా కలెక్టర్



**నారాయణపేట టౌన్ సూర్య న్యూస్ :** నారాయణపేట జిల్లాలో చదువుల పండగ కార్యక్రమం కొనసాగించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. శనివారం ఆమె అదనపు కలెక్టర్, సంచిత్ గంగ్వార్ తో కలిసి కలెక్టర్ ఛాంబర్ లో విద్యాశాఖ పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎస్ఎస్సి చదువుతున్న విద్యార్థుల మార్కులు తల్లిదండ్రులకు తెలిసేలా చేయడానికి ఎస్ఎంఎస్ ద్వారా ప్రతిభ తెలిసేలా సాఫ్ట్వేర్ డెవలప్ చేయాలన్నారు. ప్రతి విద్యార్థి అపర్ సంఖ్య పెంచాలన్నారు. ఎస్ఎస్సి విద్యార్థులకు ప్రత్యేక పిటిఎం ఏర్పాటు చేయాలన్నారు. ఎస్ఎస్సి తర్వాత విద్యార్థులు ఇంటర్మీడియట్ ఎక్కడ చదువుతారో అధికారులు రికార్డు చేయాలన్నారు. సోలార్ ప్లాంట్ పై ప్రజలకు అవగాహన కల్పించి దాని కొరకే ప్రజలను ఎడ్యుకేట్ చేయాలన్నారు. బాల్యవివాహాలను అరికట్టడానికి ప్రజల్లో అవగాహన పెంచాలన్నారు. అలాగే ఎస్ఎస్సి చదువుతున్న విద్యార్థుల పరిక్షాలకి సంబంధించిన మార్క్స్ మరియు హాజరు తదితర వివరాలు పేరెంట్స్ ఎప్పటికప్పుడు తెలుసుకునే ఉదంగత్ అప్ ను డెవలప్ చేసి పేరెంట్స్ కి అందుబాటులో తెచ్చి చూసుకునే విదంగా అవగాహన టీచర్స్ మరియు హెడ్మాస్టర్ సంబంధిత అధికారులు చర్యలు తీసుకునే విధంగా చూడాలనీ కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో ట్రైని కలెక్టర్ ప్రణయ్, ఆర్డీఓ రాంచందర్, డిప్యూటీ కలెక్టర్ ట్రైని శ్రీరామ్ ప్రణీత్, ఫణిరాజ్ డిప్యూటీ కలెక్టర్ ట్రైని, డిపిఓ సుధాకర్ రెడ్డి, రాజేష్ కుమార్, యాద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

## కాలనీలో వైన్ షాపులు ఎత్తివేయాలి



**తెలకపల్లి సూర్య న్యూస్ :** మండలకేంద్రం శ్రీనివాస కాలనీ ఇతర ఇండ్ల మధ్య ఏర్పాటు చేసిన వైన్ షాపులను వెంటనే ఎత్తివేయాలని అక్కడ ప్రజలు శనివారం తెలకపల్లి ఎక్సైజ్ శాఖ సిఐ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు, వైన్ షాపుల కారణంగా కాలనీప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆరోపించారు, ఇప్పటికే రెండువైన్షాపులు అక్కడ నిర్వహిస్తుండగాఈసారి అదనంగా మంజూరైన మరోవైన్ షాపును కూడా కాలనీలోనే ఏర్పాటు చేసేందుకు సిద్ధమవుతున్నారని చెప్పారు, మహిళలు, విద్యార్థులు తదితరులు వైన్ షాప్ల ముందు రాక పోకలు చేయాలంటే ఇబ్బంది పడుతున్నారు, కొందరు మద్యం సేవించి రాత్రిళ్ళు సైతం అక్కడే నిద్రిస్తూప్రజలను హిస్టారీతిగా మాట్లాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు, కాలనీలో వైన్ షాపులు బయటకి తరలించకుంటే ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరిస్తున్నారు, వైన్ షాపులు కాలనీ నుంచి తరలించేందుకు చర్యలు తీసుకుంటామని, కాలనీవాసులు సంయమనం పాటించాలని ఎక్సైజ్ అధికారులు చెబుతున్నారు, ఫిర్యాదు సందర్భంగా కాలనీవాసులు రమేష్, అంజి, రవి, శేఖర్, ప్రేమ్ కుమార్, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజలతో మమేకమవుతూ గ్రామాల్లో బీట్ డ్యూటీ అవగాహన ఎస్సై : పి.రాజు



**దామరగిద్ద సూర్య న్యూస్ :** జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఐపీఎస్ ఆదేశాల మేరకు దామరగిద్ద మండలంలోని లింగరెడ్డివల్లి, లోకుర్తి, గడి మున్కన్ పల్లి ,అన్న సాగర్ గ్రామాలలో దామరగిద్ద బీట్ డ్యూటీ పోలీసులు రాజశేఖర్, గోవర్ధన్ లు బీట్ డ్యూటీ నిర్వహించడం జరిగిందని ఎస్సై పి.రాజు తెలిపారు. గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి ప్రజలతో మమేకమవుతూ వారి స్థితిగతులు, సమస్యలు, భద్రతా అంశాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గ్రామస్థులకు పోలీసులు ముఖ్యంగా పలు విషయాలపై అవగాహన కల్పించారు. ప్రస్తుతం టెక్నాలజీతో పాటు పెరుగుతున్న సైబర్ నేరాల గురించి, తెలియని లింకులు క్లిక్ చేయకూడదని, ఓటీపీ/ బ్యాంక్ వివరాలు ఎవరికీ చెప్పకూడదని తెలిపారు. యువతలో వ్యాప్తి చెందుతున్న మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలు, వాటి చట్టపరమైన పరిణామాలు వివరించడం జరిగింది. గ్రామాల్లోకి వచ్చే అపరిచిత వ్యక్తుల విషయంలో అప్రమత్తంగా ఉండాలని, అనుమానం ఉన్న వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించడం జరిగింది. గ్రామాలలో దొంగతనాలు జరుగకుండా ముందస్తు భద్రతాపరమైన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రజలతో ఈ బీట్ డ్యూటీ ద్వారా పోలీసులకు గ్రామ పరిస్థితులపై అవగాహన ఏర్పడడమే కాక, గ్రామస్థుల్లో భద్రతపై నమ్మకం, అవగాహన ,పెరిగినట్లు అని ఎస్ ఐ తెలిపారు

# ప్రమాదానికి గురైన విద్యార్థులకు మెరుగైన వైద్య సేవలు, విద్యార్థులకు జిల్లా యంత్రాంగం పూర్తిస్థాయిలో అండగా ఉంటాం

### - జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



**నాగర్‌కర్నూల్, సూర్యన్యూస్:** ప్రమాదానికి గురైన సాతాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయని, వైద్యసేవలపైనిరంతరం వైద్యులతో పర్యవేక్షిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు. నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని జిల్లా ఆస్పత్రిలో పెద్దకొత్తపల్లి మండలం సాతాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రమాదానికి గురై సర్జరీ అనంతరం చికిత్స పొందుతున్న నందు చరణ్, తేజ విద్యార్థులను డీఈఓ రమేష్ కుమార్, డిఎంహెచ్ఓ రవి నాయకులతో కలిసి నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ శనివారం పరామర్శించి వారికి ధైర్యం కల్పించారు. ఎలాంటి ఇబ్బందులు ఉన్ననేరుగా తన దృష్టికి తీసుకురావాలని ఈ సందర్భంగా విద్యార్థుల కలెక్టర్ సూచించారు. ప్రమాద వివరాలను విద్యార్థులతో కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పాఠ్యపుస్తకాలు తీసుకురావడానికి ఎవరు పంపారు, ఎవరెవరు వచ్చారు అనే సమాచారాన్ని కలెక్టర్ నేరుగా విద్యార్థులతో అడిగి తెలుసుకున్నారు. ఏవైనా ఇబ్బందులు ఉంటే నేరుగా తనదృష్టికి తీసుకురావాలని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు. జిల్లా ఆసుపత్రి వైద్యులతో మాట్లాడుతూ విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి విషయాలను తెలుసుకున్నారు. చికిత్స అనంతరం డిస్చార్జ్ అయిన తర్వాత విద్యార్థులకు ప్రత్యేక బోధనలను అందించాలని డిఈఓ రమేష్ కుమార్‌ను కలెక్టర్ ఆదేశించారు. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు తనకు తెలియజేయాలని జిల్లా వైద్యాధికారిని కలెక్టర్ ఆదేశించారు. హైదరాబాద్లో నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న శివ అనే విద్యార్థి ఆరోగ్య పరిస్థితులపై కలెక్టర్ ఆరా తీశారు. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితులపై ఎప్పటికప్పుడు పరివేక్షించాలని డిఈఓ, డిఎంహెచ్ఓ ను కలెక్టర్ ఆదేశించారు. జిల్లా కలెక్టర్ వెంట జిల్లా విద్యాశాఖ అధికారి రమేష్ కుమార్, డిఎంహెచ్ఓ రవి నాయక్, జిల్లా ఆసుపత్రి వైద్యులు రోహిత్ ఇతర వైద్యులు తదితరులు ఉన్నారు.

## క్రమశిక్షణ లోపిస్తే జీవితం అంధకారం : డిఎస్పీ వెంకటేశ్వర్లు



**మహబూబ్‌నగర్ పియూ సూర్యన్యూస్:** శనివారం పాలమూరు విశ్వవిద్యాలయం లైబ్రరీ ఆడిటోరియంలో పాలమూరు విశ్వవిద్యాలయం యాంటీ ర్యాగింగ్ సెల్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వెంకటేశ్వర్లు సబ్ డివిజనల్ ఆఫ్ పోలీస్ మహబూబ్నగర్ హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ క్రమశిక్షణతో చదువుకొని మంచి ఉద్యోగాలలో స్థిరపడి మీరు మీ తల్లిదండ్రులు కన్నకలలను సహకారం చేసే విధంగా మీప్రాంతానికి, మరియు మీరుచదువుకున్నటువంటి విశ్వవిద్యాలయానికి మంచి పేరు తెచ్చే విధంగా ఉండాలని సూచించారు. 1860 ఇండియన్ పీనల్ కోడ్ కొంత సరళంగా ఉండేదని ప్రస్తుతం ఉన్నటువంటి బిఎంఎస్ లోని సెక్షన్లు 351, 352,79 బి.ఎన్.ఎస్ చాలా కఠిన తరంగా ఉన్నాయని ఈ సెక్షన్‌లపై కేసులు నమోదైతే విద్యార్థుల యొక్క ఉజ్వల భవిష్యత్తు నాశనం అవుతుందని తెలిపారు. యూనివర్సిటీ పీజీ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ డి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు ఒక కుటుంబం మాదిరిగా అందరూ కలిసిమెలిసి నడుచుకోవాలని అదేవిధంగా పాలమూరు విశ్వవిద్యాలయంలో ఉన్నటువంటి లైబ్రరీ, కంప్యూటర్ ల్యాబులు సైన్స్ ప్రయోగశాలలు మరియు క్రీడా సదుపాయాలు మంచిగా ఉన్నాయి ఉపయోగించుకోవాలని అన్నారు. తల్లిదండ్రులు పెట్టుకున్నటువంటి ఆశలను ఒమ్ము చేయకుండా కష్టపడి చదివి మంచి స్థాయిలలో స్థిరపడాలని సూచించారు. శ్రీనివాస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ మహబూబ్నగర్ మాట్లాడుతూ పరిచయాల పేరుమీద వేధింపులకు గురిచేస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని విశ్వవిద్యాలయంలో చదువుతున్నటువంటి విద్యార్థిని విద్యార్థులు వాళ్ల యొక్క మైండ్ మెచ్యూరిటీ కలిగి ఉంటారని ఇక్కడ మంచిగా చదువుకొని మంచి పౌరులుగా సమాజంలోకి అడుగుపెట్టాలని కోరినారు. అనంతరం యాంటీ ర్యాగింగ్ బృందము మంచి ప్రదర్శనలతో విద్యార్థిని విద్యార్థులను ఆకట్టుకున్నారు. షీటీం సభ్యులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ డాక్టర్ ఏ కరుణాకర్ రెడ్డి, ప్రిన్సిపల్ ఫార్మసి కాలేజ్ డాక్టర్ సిహెచ్ రవికాంత్, వైస్ ప్రిన్సిపల్ యూనివర్సిటీ పీజీ కాలేజ్ డాక్టర్ మనేమోనీ కృష్ణయ్య, విజయకుమార్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ రూరల్ పోలీస్ స్టేషన్, ప్లేస్మెంట్ ఆఫీసర్ పాలమూరు విశ్వవిద్యాలయం డాక్టర్ ఎస్ ఎన్ అర్జున్ కుమార్, డాక్టర్ శివకుమార్ సింగ్, అసిస్టెంట్ ప్రొఫెసర్ బి సురేష్ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రమాదాల నివారణకు భద్రత చర్యలు తీసుకోవాలి

### - జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి



**మహబూబ్‌నగర్, సూర్య ప్రతినిధి:** జిల్లాలోని రహదారులపై ప్రమాదాల నివారణకు భద్రతా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. శనివారం కలెక్టర్ కార్యాలయంలోని మినీ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి, ఎస్.పి. డి.జానకి తో కలిసి పోలీస్, రవాణా, జాతీయ రహదారులు, అర్%డ%బి శాఖల అధికారులతో జిల్లాలో రహదారి ప్రమాదాల నివారణకు తీసుకుంటున్న చర్యల పై సమీక్షించారు. జిల్లాలో ప్రమాదాలు జరిగే రాష్ట్ర, జాతీయ రహదారులపై ప్రమాదాల నివారణకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర రహదారులు, నేషనల్ హైవే 167, 44 లపై ప్రమాదాలు జరిగే బ్లాక్ స్పాట్ లను గుర్తించి సంబంధిత శాఖలు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రహదారులపై అవసరమైన అన్ని చోట్ల వేగాన్ని నియంత్రించే రంబుల్ స్ట్రిప్‌లు, స్పీడ్ బ్రేకులు, వేగానికి సంబంధించిన సైన్ బోర్డ్ లు, బ్రిడ్జిల వద్ద బ్రిడ్జి గోడకు స్టిక్కర్లు, సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని. సర్వీస్ రోడ్లలో లైట్లు, రోడ్లు రిపేర్లు చేయాలని. బాలానగర్, మూసాపేట బ్రిడ్జి పనులు జరుగుతున్న నేపథ్యంలో వాహనదారులకు సర్వీస్ రోడ్లలో పోవడానికి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా నేషనల్ హైవే అధికారులు చర్యలు తీసుకోవాలని. నేషనల్ హైవే 44, 167 లపై మీడియన్ ప్లాంటేషన్ కు రకరకాల పూల మొక్కల ను పెట్టాలని అన్నారు. బాలానగర్, మూసాపేట, దివిటిపల్లి వద్ద కొనసాగుతున్న రోడ్ నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తిచేయాలని సంబంధిత శాఖల అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో ఉన్న ఆర్ అండ్ బి, పంచాయతీ రాజ్ రోడ్లలను మరమత్తులు చేయాలని, జిల్లాలో ఎక్కడ రోడ్డు వల్ల ప్రమాదాలు, ప్రాణనష్టం జరగకుండా గుర్తించి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో ఎస్.పి. జానకి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, అడిషనల్ ఎస్పీ రత్నం, డీఎస్పీ వెంకటేశ్వర్లు, పంచాయతీ రాజ్ ఈ ఈ, శ్రీనివాస్ రెడ్డి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి, ట్రాన్స్పోర్ట్, ఆర్.టి.సి. సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కోటకొండలో మిత్ర ఇండస్ట్రీస్‌ను పరిశీలించిన అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్

**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్యన్యూస్:** నారాయణపేట మండలం కోటకొండ గ్రామంలో మిత్ర ఇండస్ట్రీస్‌ను పరిశీలించారు నారాయణపేట అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్, పూర్తిస్థాయిలో వసతులు ఉన్నాయా రైతులకు సౌకర్యాలు ఉన్నాయా



అని మిత్ర ఇండస్ట్రీస్ యజమాని పీర్ మైనుద్దీన్ దగ్గర పూర్తిస్థాయిలో ప్రభుత్వ అనుమతులు తీసుకోవాలని సూచించారు, అనంతరం మిత్ర ఇండస్ట్రీస్‌కు సంబంధించిన డాక్యుమెంట్లను అడిషనల్ కలెక్టర్ పరిశీలించారు. డిఎంఓ ,డీఎస్ఓ జిల్లా అధికారులు ఉన్నారు.

## జిల్లాస్థాయిలో విజేతలుగా గుండుమాల్ విద్యార్థులు



**కోస్గి సూర్యన్యూస్:** చదువుల పండుగలో భాగంగా జిల్లా స్థాయిలో క్విజ్ పోటీలలో భాగంగా 8 మరియు 9వ తరగతి విభాగంలో జిల్లా స్థాయిలో భోగారం జిల్లా పరిషత్తు, తెలంగాణ మోడల్ స్కూల్ కు చెందిన విద్యార్థులు మొదటి బహుమతి సాధించినట్లు పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు మల్లికార్జున్ తెలిపారు. శనివారం విద్యార్థులకు రీడ్ మారతాన్ ఇంగ్లీష్, తెలుగులో గెలుపొందిన విద్యార్థినిలకు స్పెల్ బి జిల్లా పరిషత్తు గుండు మాల్ కు చెందిన విద్యార్థినిని ప్రాథమిక స్థాయిలో కూడా యుపిఎస్ బలబద్రయపల్లి, పిఎస్ భక్తిమల్లకు చెందిన విద్యార్థులను మండల ఎంఈఓ శేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు వివిధ భాగాలలో మొత్తం 14 మంది విజేతలను సన్మానించడం జరిగిందని ఆయన అన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మునుముందు నిర్వహించే జిల్లా స్థాయి, రాష్ట్రస్థాయి పోటీల్లో విద్యార్థులు పాల్గొని బహుమతులు సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న ఉచిత కంటిపొర శస్త్ర చికిత్స శిబిరం



**లింగాల, సూర్య న్యూస్:** అనూష ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ అధినేత అండపల్లి జలంధర్ రెడ్డి సహకారంతో శంకర నేత్రాలయం చెన్నై సంయుక్తంగా నిర్వహిస్తున్న ఉచిత కంటిపొర శస్త్ర చికిత్స వైద్య శిబిరం లింగాల మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో విజయవంతంగా నిర్వహించబడుతున్నది. శనివారం ఏడవ రోజు వివిధ ప్రాంతాల నుంచి కంటి సమస్యతో ఉన్నవారికి పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా శంకర నేత్రలాయ చెన్నై కో ఆర్డినేటర్ రాజయ్య మాట్లాడు తూ నెల 9 న ప్రారంభమైన ఈ శిభిరంలో కంటి పరీక్షలు నిర్వహించడంతోపాటు అనుభవజ్ఞులైన కంటి వైద్య నిపుణులు డాక్టర్ అలేక్,డాక్టర్ బన్సాలా లు శంకర నేత్రాలయ మొబైల్ ఐ సర్జికల్ యూనిట్ రెండు బస్సులలో కంటి పొర (శుక్లం) శస్త్ర చికిత్సలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కంటి వైద్య నిపుణులు ఇప్పటివరకు సుమారు 800 మందికి కంటి పరీక్షలు నిర్వహించి శనివారం నాటికి50 మందికి ఆపరేషన్లను విజయవంతంగా నిర్వహించిన్నట్లు తెలిపారు. ఆపరేషన్ చేయించుకున్న వారికి ఉచితంగా అద్దాలు ఇవ్వడం తో పాటు మందులు ఇచ్చి కంటి దృష్టి పునరుద్ధరణ- కంటి సంరక్షణ కోసం తీసుకొవాల్సిన తగు జాగ్రత్తలు వెల్లడించినట్లు తెలిపారు. లింగాల మండల ప్రజలు యొక్క అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో శంకర్ నేత్రాలయ కోఆర్డినేటర్ రాజయ్య,సామాజిక కార్యకర్త రేణయ్య తదితరులు పాల్గొన్నారు.

## నెరవేరిన సొంతింటి కల

### - మార్కెట్ కమిటీ చైర్మన్ శివారెడ్డి



**నారాయణపేటటౌన్ సూర్యన్యూస్:** కాంగ్రెస్ పర్బుత్వం ఇచ్చిన మాట ప్రకారం పేదలకు సొంతింటి కల నెరవేరుతుందని నారాయణపేట మార్కెట్ కమిటీ చైర్మన్ ఆర్ సదా శివారెడ్డి అన్నారు. శనివారం ఎమ్మెల్యే డా చిట్టెం పర్ణిక రెడ్డి ఆదేశాల మేరకు నారాయణపేట మండలం అప్పక్ పల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇంటి గృహ ప్రవేశం కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ తో కలిసి నారాయణపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రాంపురం శివారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా శివారెడ్డి మాట్లాడుతు ఇళ్లు లేని ప్రతి పేదకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. నేడు ఇంటిని ప్రారంభించిన ఈ కుటుంబం ఆనందంతో ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సుదర్శన్, హౌసింగ్ ఏఈ శ్వేత, ఎ ఎం సు వైస్ చైర్మన్ హన్మంతు,ఆర్టీఏ మెంబెర్ పోషల్ రాజేష్, డైరెక్టర్ బోయ శరణప్ప, మండల నాయకులు గౌస్, రాజీ రెడ్డి, గ్రామ నాయకులు కన్కి రెడ్డి, అశోక్ రెడ్డి, గోపాల్ రెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మీయ భరోసా రెండవ విడత నగదును తక్షణమే జమ చేయాలి

## - తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నరసింహ



**అచ్చంపేట సూర్య న్యూస్ :** భూమిలేని వ్యవసాయ కూలీలకు ఆత్మీయ భరోసా రెండో విడత నగదును విడుదల చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం అచ్చంపేట మండలకమిటీ ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయంలో డిటి నజీర్కి డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి నరసింహ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఇచ్చిన ఆరు గ్యారెంటీలో భాగంగా భూమిలేని నిరుపేద కుటుంబాలకు ఏడాదికి 12 వేల రూపాయలు చొప్పున నగదును జమ చేస్తామని చెప్పి కేవలం మొదటి విడత మాత్రమే 6000 జమ చేయడం జరిగిందన్నారు. మిగతా రెండో విడతను తక్షణమే అకౌంట్లో జమ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు పెరిగిన ధరలకు అనుగుణంగా కూలీలకు వేతనాలు పెంచే విధంగా కార్మిక శాఖ తగు చర్యలు జీవోలను సవరించి కూలిరేట్లను పెంచాలని వారు కోరారు. మహిళలకు నెలకు 2500 చొప్పున నగదును ఇస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం హామీని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆసరా పెన్షన్లు రెట్టింపు చేస్తామని హామీ కూడా అమలు చేయాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వంలో ఇచ్చినటు వంటి ఇందిరమ్మ ఇండ్లను లబ్ధిదారులకు నేటి కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయకపోవడంలో విడ్డూరమని విమర్శించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి పింఛన్లు ఇంద్రమ్మ భరోసా ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చి పేదలని ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఎస్ మల్లేష్, మండల కార్యదర్శి వర్ధ%శీ% సైదులు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు వెంకటయ్య, సురేష్, రవి, రాజు, నారయ్య తదితరులు పాల్గొన్నారు.

# జనసేన పార్టీ క్రియాశీల సభ్యత్వం కోసం వాలంటీర్ల సమావేశం



**మక్తల్ సూర్య న్యూస్ :** పట్టణ కేంద్రంలోని జనసేన పార్టీ కార్యాలయంలో తెలంగాణ జనసేన పార్టీ రాష్ట్ర నాయకత్వం ఆదేశాల మేరకు మక్తల్ జనసేన పార్టీ ఇంచార్జ్ డాక్టర్ మణికంఠ గౌడ్ సీనియర్ నాయకుల ఆధ్వర్యంలో అతి త్వరలో ప్రారంభం కానున్న క్రియాశీల సభ్యత్వం కోసం వాలంటీర్ల ఎన్నిక కోసం సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశం సందర్భంగా డాక్టర్ మణికంఠ గౌడ్ మాట్లాడుతూ నారాయణపేట జిల్లా మూడు నియోజకవర్గాలైన కొడంగల్ నియోజకవర్గం నారాయణపేట నియోజకవర్గం మక్తల్ నియోజకవర్గం నాయకులందరూ కలిసికట్టుగా పార్టీ బలోపేతం కోసం పనిచేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నారాయణపేట జిల్లా జనసేన పార్టీ కార్యకర్తలు మక్తల్ నియోజకవర్గ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం తోనే పేదల సొంతింటి కల సాకారం

## - ఇందిరమ్మ ఇంటికి గృహప్రవేశం చేసిన ఎమ్మెల్యే కసిరెడ్డి



**కల్వకుర్తి సూర్య న్యూస్:** కాంగ్రెస్ ప్రభుత్వంతోనే పేదల సొంతింటి కల సాకారమైందని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. శనివారం కల్వకుర్తి మండల పరిధిలోని ఎల్లికట్ట గ్రామంలో పోలేమోని అనిత, శంకర్ ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశం కార్యక్రమానికి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు, ఇందిరమ్మ రాజ్యంలో పేదల సొంత ఇంటి కల నెరవేరుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు, ఎన్నికల్లో ఇచ్చిన హామీలు కాంగ్రెస్ ప్రభుత్వం తూచా తప్పకుండా అమలు చేస్తుందన్నారు, రాష్ట్రం అప్పుల్లో ఉన్న పేద ప్రజల అభ్యున్నతి కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారన్నారు, గత బిఆర్ఎస్ ప్రభుత్వం పేద ప్రజలకు ఒక్క డబల్ బెడ్రూం ఇల్లు కూడా అందించలేదని దుయ్యబట్టారు, మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వమని మరోసారి రుజువు చేశామన్నారు, కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే ప్రజలకు ఒక నమ్మకం అని, జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని బారి మెజార్టీతో ప్రజలు గెలిపించారని ఆయన పేర్కొన్నారు, బిఆర్ఎస్, బిజెపిని ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు, కల్వకుర్తి నియోజవర్గానికి దాదాపు 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశామని గుర్తు చేశారు, ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇండ్లు విడతల వారీగా అందిస్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు, ఈ కార్యక్రమంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ మెంబర్ ఠాకూర్ బాలాజీ సింగ్, ఎంపీడీవో వెంకట్రారాములు, హౌసింగ్ డీఈ కేదార్, పంచాయతీ కార్యదర్శి స్వర్ణలత, కల్వకుర్తి మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్, ఎల్లికట్ట మాజీ సర్పంచ్ రాకేష్ కుమార్, మార్కెట్ చైర్మన్ మనీలా సంజీవ్ యాదవ్, ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు జిల్లెల్ల రాములు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ రమకాంత్ రెడ్డి, నాయకులు సురేందర్ రెడ్డి, దామోదర్ గౌడ్, మట్ట భూపాలరెడ్డి, నాగయ్య, వెంకట్ రెడ్డి, దున్న భాస్కర్, పడకంటి వెంకటేష్, దున్న సురేష్, గ్రామ ప్రజలు తదితరులు ఉన్నారు.

# డయల్ యువర్ ఎస్పీ ఫిర్యాదుకు స్పందన తీలేరు మరికల్ ప్రధాన రోడ్డుపై ఉన్న బారికేడ్లకు రేడియం స్టిక్కర్లు ఏర్పాటు : ఎస్పీ డాక్టర్ వినీత్




**మరికల్ సూర్య న్యూస్:** డయల్ యువర్ ఎస్పీ కార్యక్రమంలో మరికల్ మండలం తీలేరు గ్రామానికి చెందిన ఒక వ్యక్తి జిల్లా ఎస్పీ కి ఫోన్ ద్వారా తీలేరు నుంచి మరికల్ ప్రధాన రోడ్డుపై ఏర్పాటు చేసిన బారికేడ్లకు రేడియం స్టిక్కర్లు, లేకపోవడంతో ముఖ్యంగా రాత్రివేళల్లో రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని పేర్కొన్నారు. కాబట్టి బారికేడ్లపై రేడియం స్టిక్కర్లు వేయించాలని ఎస్పీ కి వినతి చేశారు. ఈ ఫిర్యాదును అత్యంత ప్రాముఖ్యంగా తీసుకున్న జిల్లా ఎస్పీ సంబంధిత పోలీసు సిబ్బందికి వెంటనే ఆదేశాలు జారీ చేసి, రోడ్డుపై ఉన్న బారికేడ్లకు రేడియం స్టిక్కర్లు తక్షణమే అమర్చేలా చర్యలు తీసుకున్నారు. ప్రజల భద్రత కోసం ఇలాంటి సూచనలు ఎంతో ఉపయోగకరమని, డయల్ యువర్ ఎస్పీ ద్వారా వచ్చే ప్రతి ఫిర్యాదును గౌరవించి తక్షణమే స్పందిస్తామని ఎస్పీ తెలిపారు.

## గ్రామీణ రాజకీయాలపై ఓటీటీ వెబ్ సిరీస్



**ఉప్పునుంతల, సూర్య న్యూస్:** ఉప్పునుంతల మండలం ఉప్పరిపల్లి గ్రామం మరియు బీఎంఆర్ గార్డెన్ (బొజ్జ మోహన్ రెడ్డి గార్డెన్) పరిసరాల్లో విలేజ్ పాలిటిక్స్ కాన్సెప్ట్‌తో తెరకెక్కుతున్న ఓటీటీ వెబ్ సిరీస్ షూటింగ్ శుక్రవారం జరగింది. ఉప్పరపల్లి వాస్తవ్యులు సీఎం ప్రవాసీ ప్రజావాణి స్టేట్ కోఆర్డినేటర్ బొజ్జ అమరేందర్ రెడ్డి నిర్మిస్తున్న ఈ సిరీస్ స్థానిక రాజకీయాల వాస్తవ పరిస్థితులను ప్రతిబింబించేలా రూపొందుతున్నట్లు యూనిట్ సభ్యులు తెలిపారు. గ్రామీణ వాతావరణాన్ని నిజస్వరూపంలో చూపించేందుకు ఉప్పరిపల్లి గ్రామం, బీఎంఆర్ గార్డెన్‌ను ప్రధాన లొకేషన్లుగా ఎంచుకున్నామని వారు పేర్కొన్నారు. షూటింగ్ చూసేందుకు గ్రామస్తులు అధిక సంఖ్యలో చేరగా, కళాకారులకు గ్రామస్తులు సహకరించారు. త్వరలోనే ఈ వెబ్ సిరీస్‌ను ఓ ప్రముఖ ఒటిటి ప్లాట్‌ఫార్మ్‌లో విడుదల చేయనున్నట్లు యూనిట్ వెల్లడించింది.

## ఆర్థిక వనరులను సద్వినియోగపర్చుకుంటే ఉజ్వల భవిష్యత్తు



**మహబూబ్‌నగర్ పియూ సూర్యన్యూస్:** శనివారము పాలమూరు విశ్వవిద్యాలయం అకాడమిక్ ఆడిటోరియం డిపార్ట్మెంట్ ఆఫ్ బిజినెస్ మేనేజ్మెంట్ ఆధ్వర్యంలో వర్క్ షాప్ నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యూనివర్సిటీ పీజీ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ డి మధుసూదన్ రెడ్డి హాజరై ప్రసంగించారు. డాక్టర్ డినరసింహారెడ్డి మాట్లాడుతూ ఆర్థిక వనరులను సక్రమంగా పెట్టుబడిల ద్వారా వినియోగించుకోవాలని కోరారు. పబ్లిక్ మ్యూచువల్ ఫండ్స్ లో పెట్టుబడులు పెడితే అధిక లాభాలు వస్తాయని విద్యార్థులకు సూచించారు. ప్రధాన వక్త వీరబ్రహ్మారావు అరకపూడ మాట్లాడుతూ భవిష్యత్తులో విద్యార్థినీ విద్యార్థులు సరైన ఆర్థిక ప్రణాళిక ద్వారా సంపదను సృష్టించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిపార్ట్మెంట్ ఆఫ్ బిజినెస్ మేనేజ్మెంట్ హెచ్‌ఓడి డాక్టర్ జావేద్, మహమ్మద్ ఖాన్, ప్లేస్మెంట్ ఆఫీసర్ పాలమూరు విశ్వవిద్యాలయం డాక్టర్ ఎస్ఎన్ అర్జున్ కుమార్, బాలికల వసతి గృహ వార్డెన్ డాక్టర్ నాగ సుధా, సహాయ పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ అరుంధతి రెడ్డి, ఆదర్శ కళాశాల అధ్యాపకులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొని వర్క్ షాప్ లో పాల్గొన్నారు.

## రెజ్లింగ్ పోటీల్లో పియు సత్తా చాటాలి-వీసీ శ్రీనివాస్



**మహబూబ్ నగర్ పియు సూర్య న్యూస్ :** పాలమూరు విశ్వవిద్యాలయం క్రీడా విభాగం అసోసియేషన్ ఆఫ్ ఇండియన్ యూనివర్సిటీస్ నిర్వహించేటటువంటి సౌత్ జోన్ మరియు ఆల్ ఇండియా ఇంటర్సిటీ రెజ్లింగ్ ఉమెన్స్ విభాగంలో పాలమూరు యూనివర్సిటీ సెలక్షన్స్ పూర్తయ్యాయని పియుపిడి డా వై శ్రీనివాస్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు.ముఖ్యఅతిథిగా యూనివర్సిటీ ఉపకులపతి ప్రొఫెసర్ జిఎన్ శ్రీనివాస్ ,రిజిస్టర్ ప్రొఫెసర్ పూస రమేష్ బాబు హాజరై క్రీడలను తిలకించి క్రీడాకారులకు పలు సూచనలు చేశారు .రెజ్లింగ్లో యూనివర్సిటీ సత్తా చాటాలని కొనియాడారు.అనంతరం గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ ఫిజికల్ డైరెక్టర్ మరియు రెజ్లింగ్ అసోసియేషన్ సెక్రెటరీ యు రవికుమార్ ,పిడి రెజ్లింగ్ కోచ్ పి శ్రీనివాస్ ,ఎస్జీఐ ఎఫ్ అసిస్టెంట్ సెక్రెటరీ నారాయణపేట డిస్టిక్ ఏం నరసింహారెడ్డి, పీ డి శ్వేత ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. క్రీడాకారులు యూనివర్సిటీ ఆఫ్ కోట రాజస్థాన్లో జరుగు పోటీల్లో పాల్గొంటారని తెలిపారు.

# రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

### - ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



**కల్వకుర్తి సూర్యన్యూస్:** రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. శనివారం కల్వకుర్తి పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డు, జయప్రకాష్ తండాలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వము కొనుగోలు చేస్తుందన్నారు, రైతులకు గిట్టుబాటు ధర కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యమన్నారు, దళారుల చేత రైతులు మోసపోవద్దని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు విక్రయించాలని ఎమ్మెల్యే సూచించారు, కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాతి ప్రభుత్వమన్నారు, ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్, మార్కెట్ చైర్మన్ మనీల సంజీవ్ యాదవ్, కమిషనర్ మహమ్మద్ షేక్, మార్కెట్ సెక్రటరీ శివరాజ్, మార్కెట్ డైరెక్టర్లు రమకాంత్ రెడ్డి, మసూద్, ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ మెంబర్ జిల్లెల్ల రాములు, నాయకులు బాలు నాయక్, మట్ట వెంకటయ్య గౌడ్, గోపిరెడ్డి రామ్ రెడ్డి, చిగులపల్లి సతీష్, సంతు యాదవ్, దున్న భాస్కర్, దున్న సురేష్, తదితరులు ఉన్నారు.

# మహిళా చైతన్యంతోనే సమాజాభివృద్ధి

### - కుటుంబంలో మహిళ పాత్ర ఎంతో విలువైనది
### - న్యాయవాది పూర్ణిమ



**నాగర్‌కర్నూల్, సూర్యన్యూస్:** మహిళలు చైతన్య వంతం కావడం వల్లనే సమాజం పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందుతుందని అడ్వకేట్ పూర్ణిమ అన్నారు. శ్రీ సరస్వతీ శిశు మందిర్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన సప్తశక్తి సంఘం కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు మహిళా శక్తి రూపమని ఏ పనిలోనైనా విజయం సాధించాలంటే మహిళల భాగస్వామ్యం అవసరమన్నారు. అలాగే ఈ కార్యక్రమంలో డాక్టర్ సురేఖ మాట్లాడుతూ స్వతంత్ర సంగ్రామంలో సైతం వీరనారుల పోరాటంలో వెలకట్టలేనిది అన్నారు. కుటుంబంలో మహిళ పాత్ర ఎంతో విలువైనది సమాజాభివృద్ధికి వారి ప్రోత్సాహం ఎంతో అవసరం అని సూచించారు అన్ని రంగాల్లోనూ మహిళలు రాణించాలని అందుకు ఒకరికొకరు సహకరించుకోవాలని అన్నారు అదేవిధంగా విదేశీ వస్తువులను విడనాడి స్వదేశీ వస్తువులను ప్రోత్సహించాలన్నారు. ఉమ్మడి కుటుంబాలను ప్రోత్సహించాలని అన్నారు. వివాహ వ్యవస్థను బలోపేతం చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షురాలు గా శ్రీమతి పత్తికొండ లక్ష్మీ పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో మిడిదిడి వరలక్ష్మి సన్మానించడం జరిగింది. శ్రీమతి ప్రసన్న లక్ష్మీ పాఠశాల ప్రధానాచార్యులు మాట్లాడుతూ ద్రౌపదిలోని కీర్తి, రుక్మిణిలోని స్త్రీ, గార్గిలోని వాక్కు , కుంతి లోని స్మృతి, సావిత్రిలోనీ మేధ ,సీతలోని ధృతి ,గాంధారిలో క్షమ సప్తశక్తులు స్త్రీలో ఇమిడి ఉన్నాయని తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యక్షులు శ్రీ వాస రమేష్ బాబు కార్యదర్శి బండారు ప్రవీణ్ రెడ్డి ,కోశాధికారి చింతకుంట శేషి రెడ్డి ,సహకార్యదర్శి మోహన్ సాగర్ పాఠశాల ఆచార్య బృందం లలిత, గౌతమి, జ్యోతి, చంద్రకళ, విజయలక్ష్మి, కొండయ్య, సుభద్ర, ఉమామహేశ్వరి బాలరాజు ,ప్రసన్న ,దివ్య, దుర్గా భవాని, సువర్ణ స్వాతి, సుజాత పాల్గొన్నారు.

# కనుల పండుగగా శనేశ్వర స్వామి వ్రతాలు

### - 306 మంది దంపతులతో శనీశ్వర స్వామి వ్రతాలు
### - ఆలయ ప్రధాన అర్చకులు డాక్టర్ గవ్వ మఠం విశ్వనాథ శాస్త్రి





**బిజినపల్లి సూర్యన్యూస్:** మానవునికి జన్మ రిత్యా గోచార రీత్యా అష్టమ, అర్ధాష్టమ,ఏలినాటి శని గ్రహ ప్రభావం నివారణ నిమిత్తం శనేశ్వర స్వామి వ్రతాలు నిర్వహించడంతో గ్రహశాంతి ప్రాప్తిస్తుందని ఆలయ ప్రధాన అర్చకులు గవ్వమటం విశ్వనాథ శాస్త్రిఅన్నారు. మండల పరిధిలోని నంది వడ్డేమాన్ గ్రామంలో గల నందీశ్వర శనేశ్వర ఆలయంలో కార్తీక చివరి శనివారం నాడు 306 మంది దంపతులతో శాస్త్రోక్తంగా వేదమంత్రో చరణల మధ్య శనేశ్వర స్వామి వ్రతాలు కన్నుల పండుగగా జరగాయని ఆలయ ప్రధాన అర్చకులు డాక్టర్ గవ్వ మఠం విశ్వనాథ శాస్త్రి అన్నారు. ఆంధ్రప్రదేశ్ తెలంగాణ వేద ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు శనీశ్వర స్వామిని భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు.అనంతరం ఆలయ ఆవరణలో నిర్వహించిన శనేశ్వర స్వామి వ్రతాలలో పాల్గొన్నారు. శనీశ్వర స్వామి అనుగ్రహం పొందుటకు స్వామివారికి తిలతల అభిషేక పూజలు చేశారు. స్వామివారి సంపూర్ణ అనుగ్రహం పొందుటకు,తృప్తి చెందుటకు శనీశ్వర స్వామి వ్రతాలు నిర్వహిస్తారని అన్నారు. వేదమూర్తులైన బ్రాహ్మణులు శనేశ్వర స్వామి వ్రతాలు వేద మంత్ర చరణల మధ్య నిర్వహించి స్వామివారి యొక్క కథలను వినిపించారు. అనంతరం వేద ఆశీర్వచనం తీసుకొని తీర్థప్రసాదాలను స్వీకరించారు. బ్రహ్మాసూత్రం గల పరమశివుని భక్తులు దర్శించుకున్నారు. ఆలయ ఆవరణలో దేవాలయం, గ్రామస్తులు నిర్వహించిన కార్తిక వనభోజనంలో వేలాదిగా పాల్గొన్న భక్తులు అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. భక్తులకు నీటి వసతి భోజన వసతి కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ వెల్దండ గోపాల్ రావు, కమిటీ సభ్యులు రాజేష్, అడ్వకేట్ వీరశేఖర్, ప్రభాకర చారి, శ్రీకాంత్ రెడ్డి, ఆలయ అర్చకులు గవ్వమటం ఉమామహేశ్వర్, శాంతి కుమార్, ఆలయ సిబ్బంది గోపాల్ రెడ్డి, గ్రామస్తులు, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు, మహిళలు, చిన్నారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## 5.2 క్వింటాళ్ల పిడిఎస్ రైస్ పట్టివేత : ధన్వాడ ఎస్సై రాజశేఖర్



**ధన్వాడ మేజర్‌న్యూస్:** ధన్వాడ పోలీస్‌స్టేషన్‌పరిధిలో కొండాపూర్ గ్రామంలో కోమటి కృష్ణయ్య శెట్టి అనే వ్యక్తికి చెందిన ఇంట్లో అక్రమంగా పిడిఎస్ రైస్ నిల్వ ఉంచినందున పక్క సమాచారంతో టాస్క్ ఫోర్స్, ధన్వాడ పోలీసులు దాడులు నిర్వహించి 5.2 క్వింటాళ్ల పిడిఎస్ రైస్ పట్టుకొని పోలీస్ స్టేషన్కు తరలించి డిటి పంచనామా అనంతరం కోమటి కృష్ణయ్య పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ధన్వాడ ఎస్సై రాజశేఖర్ తెలిపారు. ధన్వాడ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎవరైనా అక్రమంగా పిడిఎస్ రైస్ నిల్వ ఉంచిన, రవాణా చేసిన, ఇతరులకు అమ్మిన అట్టి వ్యక్తులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

## శునకాల నివారణకు చర్యలు తీసుకోవాలని వినతి.



**కల్వకుర్తి సూర్య న్యూస్ :** మండల పరిధిలోని తర్నికల్ గ్రామంలో శునకాల నివారణకు చర్యలు తీసుకోవాలని కోరుతూ గ్రామస్తులు శనివారం గ్రామ సెక్రెటరీ వినతిపత్రం అందజేశారు. గ్రామంలో శునకాలు ఎక్కువై చిన్నపిల్లలను, వృద్ధులను కరుస్తున్నాయని వాటిని నివారించాలని వారు కోరారు, వినతి ఇచ్చిన వారిలో తాళ్ల సురేష్ గౌడ్, వర్కాల దేవయ్య, బచ్చలకూర శ్రీశైలం , అంతారం బక్కయ్య, గొడుగు వెంకటేష్, జంపుల సాయి బాబు, తదితరులు ఉన్నారు.

## బాధితురాలికి ఆర్థిక సాయం అందించిన బీజేపీ నాయకుడు



**అడ్డాకుల, సూర్య న్యూస్ :** అడ్డాకుల మండల పరిధిలోని కందూరు అనుబంధ గ్రామం చౌడేపల్లిలో సున్నపు పద్మ మృతి చెందడంతో భారతీయ జనతా పార్టీ జిల్లా మాజీ అధికార ప్రతినిధి మున్నూరు రమేష్ పద్మ మృతికి సంతాపం తెలిపి బాధిత కుటుంబ సభ్యులకు శనివారం రూ. 5000ల ఆర్థిక సాయాన్ని స్థానిక పెద్దల ద్వారా అందజేశారు. మృతదేహానికి నివాళులు అర్పించిన వారిలో రామచంద్రయ్య, కూరటి రాములు, జొల్లు బాలస్వామి, కురుమయ్య, రామస్వామి, యాదయ్య లు ఉన్నారు.

## భూత్పూర్‌లో హల్ ఖా ఏ జికర్ మహిఫిలే మిలాద్ ముస్తఫా



**పాలమూరు సూర్య న్యూస్:** హజ్రత్ సయ్యద్ ఆలే ముస్తఫా ఖాద్రీ మరియు మూలాన అల్హాజ్ సయ్యద్ షా బద్రుద్దీన్ హసన్ ఖాద్రి ఆధ్వర్యంలోభూత్పూర్ మండల కేంద్రంలో శుక్రవారం రాత్రి నెలవారి హల్ ఖా ఏ జికర్ మహెఫిలే మిలాద్ ముస్తఫా కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హైదరాబాద్ కు చెందిన ప్రముఖ ధార్మికవేత్త షహెజాదే గౌసే ఆజం హజ్రత్ సయ్యద్ షా ఆలే ముస్తఫా ఖాద్రీ అల్ మూసవి అల్ జిలానీ అలీ పాష సాహెబ్ మరియు మూలాన అల్హాజ్ సయ్యద్ షా బద్రుద్దీన్ హసన్ ఖాద్రి అల్ మూసవి అల్ జిలానీ సాహబ్ పాషా ఖిబ్లా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ధార్మిక సందేశం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన ధార్మిక సందేశం ఇచ్చారు. అల్లా చివరిదూత మహ్మద్ ప్రవక్త (స.అస) బోధనలు ప్రపంచమానవాళికి ఆదర్శనీయమని అన్నారు. గ్యార్వీ వేడుకలను ప్రపంచవ్యాప్తంగా ఘనంగా నిర్వహిస్తారని తెలిపారు. హజ్రత్ గౌసే ఆజమ్ ఇస్లాం అభివృద్ధికి ఎంతో కృషి చేశారని అన్నారు. ఎంతోమందికి మార్గదర్శకంగా నిలిచారని అన్నారు.

## మహిళా అదృశ్యం



**నవాబుపేట్ సూర్య న్యూస్ :** మహిళా అదృశ్యమైన సంఘటన హన్మాసానిపల్లిలో చోటు చేసుకుంది.ఎస్సై విక్రమ్ తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని హన్మాసానిపల్లి గ్రామానికి చెందిన చెన్నారపు మల్లయ్యకు,నిర్మలమ్మ(36)తో గత 15సంవత్సరాల క్రితం వివాహం జరిగింది.వీరికి ఇద్దరు ఆడ సంతానం కలదు.కాగా మల్లయ్యకు,నిర్మలమ్మకు సంసార విషయంలో తరచూ గొడవలు జరిగేవి,గత నెల 18వ,తేదీ రాత్రి అందరూ భోంచేసి నిద్రపోయారు.రాత్రి 9గంటల నుండి నిర్మలమ్మ ఎవరికి చెప్పకుండా ఎక్కడికో వెళ్ళిపోయింది.దీంతో మల్లయ్య చుట్టుపక్కల వారిని తెలిసిన బంధువులను అందరిని నిర్మలమ్మ గురించి అడిగిన ఆచూకీ లభించనందున శనివారం పోలీస్ స్టేషన్లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై విక్రమ్ తెలిపారు.

# పోలీసు సేవల ప్రమాణం పెంపే ప్రధాన లక్ష్యం

**- వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్**

**- ఆత్మకూర్ పోలీస్ సర్కిల్ కార్యాలయంలో వార్షిక భద్రతా ప్రమాణాలపై సమగ్ర సమీక్ష**



**ఆత్మకూర్, మేజర్ న్యూస్ :** నేరాలను అదుపులో ఉంచేందుకు పటిష్ట చర్యలు చేపట్టడం, గస్తీ పెట్రోలింగ్‌ను మరింత బలోపేతం చేయడం పోలీసు శాఖ ప్రధాన లక్ష్యమని వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ పేర్కొన్నారు. శనివారం ఆత్మకూరు సర్కిల్ కార్యాలయాన్ని వార్షిక తనిఖీలలో భాగంగా సందర్శించిన ఎస్పీ, అధికారులతో కలిసి కార్యాలయ పనితీరు, రికార్డుల నిర్వహణ, పరిసరాల పరిశుభ్రతను సమీక్షించారు. తనిఖీ సందర్భంగా సర్కిల్ పరిధిలో ఎక్కువగా సంభవిస్తున్న నేరాల రకం, ఎస్సీ%–%ఎస్టీ అట్రాసిటీ కేసుల నమోదు స్థితి, నేరస్థుల ప్రస్తుత పరిస్థితులు, దర్యాప్తులో ఉన్న పెండింగ్ కేసుల పురోగతి వంటి అంశాలను ఆత్మకూర్ సీఐ శివకుమార్ అడిగి తెలుసుకున్నారు. రాత్రి వేళల్లో గస్తీ విధుల్లో ఎలాంటి లోపాలు లేకుండా నేరాలను నిరోధించేందుకు నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, పోలీసు వ్యవస్థ బలం, క్రమశిక్షణ, కర్తవ్యనిష్ఠ, పారదర్శకతలో ఉందని పేర్కొన్నారు. వార్షిక తనిఖీలు కేవలం పరిశీలన మాత్రమే కాకుండా, ప్రజలకు అందించే సేవల ప్రమాణాలను మరింత మెరుగుపరచుకునే అవకాశం అని చెప్పారు. ప్రజలతో వ్యవహరించే తీరు, స్పందన వేగం, రికార్డుల పారదర్శకత వంటి అంశాలపై ప్రతి పోలీసు అధికారి ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ప్రజలు పోలీసులపై నమ్మకం ఉంచేలా సేవా ధోరణిని మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని ఎస్పీ సూచించారు. ప్రజల భద్రత, న్యాయం, విశ్వాసం అనే మూడు ముఖ్య లక్ష్యాలను ప్రతి పోలీసు అధికారి ఎప్పటికప్పుడు గుర్తుపెట్టుకుని పనిచేయాలని ఎస్పీ స్పష్టం చేశారు. నేరాల నియంత్రణలో గస్తీ, పహారా విధులు కీలకమని, పెండింగ్ కేసులను త్వరితగతిన పూర్తి చేయడం అందరి బాధ్యత అని ఆయన అన్నారు. వనపర్తి జిల్లా ప్రజల శాంతి, భద్రత, సౌకర్యం కోసం పోలీసు శాఖ ఎల్లప్పుడూ సిద్ధంగా ఉందని ఎస్పీ తెలిపారు. తనిఖీలలో వనపర్తి డీఎస్పీ వెంకటేశ్వరరావు, ఆత్మకూరు సీఐ శివకుమార్, డిసిఆర్బి ఎస్సై తిరుపతిరెడ్డి, పోలీసులు పాల్గొన్నారు.

## దేశ చట్టాల రూపకల్పనలో పాలమూరు పార్లమెంటు ఎంపీ

**- డీకే అరుణమ్మకు కేంద్రం కీలక బాధ్యతలు**

**- ప్రధానికి ధన్యవాదాలు తెలిపిన బంగ్ల లక్ష్మీకాంత్ రెడ్డి**



**నర్వ సూర్య న్యూస్:** భారత రాజ్యాంగ (130వ సవరణ) బిల్లు 2025 జాయింట్ పార్లమెంటరి కమిటీ సభ్యురాలిగా మహబూబ్ నగర్ ఎంపీ డీకే.అరుణమ్మ ని నియమించినందుకు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ కి అభినందనలు తెలిపిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ బంగ్ల లక్ష్మీకాంత్ రెడ్డి. వక్ఫ్ బోర్డు కమిటీలో కీలక పాత్ర పోషించిన అరుణమ్మకు మరోసారి కేంద్రం కీలక బాధ్యతలు అప్పగించిందని కొనియాడారు. జాయింట్ పార్లమెంటరీ కమిటీ ముఖ్యఉద్దేశాలు. 1.తీవ్రమైన నేరారోపణలు ఎదుర్కొంటున్న ప్రధానమంత్రి, ముఖ్యమంత్రులు సహా కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వ మంత్రులు 30 రోజులు కస్టడీలో నిర్బంధం ఉన్నచో.. ఆ పదవుల నుండి తొలగించ నిబంధనలను ఈ బిల్లులు ప్రతిపాదిస్తున్నాయి. 2.జమ్మూ %డ% కశ్మీర్ పునర్వ్యవస్థీకరణ (సవరణ) బిల్లు 2025, 3.యూనియన్ టెరిటోరియస్ (సవరణ) బిల్లు 2025 వంటి మూడు కీలక బిల్లులను పరిశీలించనుంది, అంతకుముందు (వక్ఫ్ బోర్డు చట్ట సవరణ బిల్లు) 2024 పై జాయింట్ పార్లమెంటరీ కమిటీలో సభ్యురాలిగా పనిచేసి ఆ బిల్లు పాస్ అవడంలో కూడా జె పి సి సభ్యురాలిగా అరుణమ్మ కీలక పాత్ర పోషించిన విషయం తెలిసిందే. తాజాగా ఈ భారత రాజ్యాంగ (130వ సవరణ) బిల్లు 2025 జెపిసి సభ్యురాలిగా నియమితులైన అరుణమ్మకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. దేశ చట్టాల రూపకల్పనలో పాలమూరు పార్లమెంట్ ఎంపీకి ప్రతినిధిత్వం కల్పించడం గర్వించదగ్గ విషయం అని డాక్టర్ బంగ్ల లక్ష్మీకాంత్ రెడ్డి సంతోష వ్యక్తం చేశారు. ఇది తెలంగాణ ప్రజలకు గర్వకారణం సముచితమైన గౌరవం అని అన్నారు. అరుణమ్మ పనితీరు, ఆమె సీనియారిటికి ఇది సముచితమైన గౌరవమని కితాబునిచ్చిన కేంద్రం. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వానికి, ప్రధాని .నరేంద్ర మోడీ కి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## రాజీమార్గం ద్వారా 2030 కేసుల పరిష్కరణ

**- ప్రధాన న్యాయమూర్తి బోయ శ్రీనివాసులు**



నారాయణ పేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ : తెలంగాణ రాష్ట్ర లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆదేశాల మేరకు నారాయణపేట జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ప్రత్యేక లోక్ అదలత్ శనివారం రోజున నిర్వహించడం జరిగింది, ఈ సందర్భంగా జిల్లాలోని ఉన్న నారాయణపేట మరియు కోస్గి న్యాయస్థానాల్లో రాజీమార్గం ద్వారా 2030 కేసులు పరిష్కరించడం జరిగింది ఇందులో భాగంగా ప్రభుత్వానికి 5,80,000/- వేల ఆదాయాన్ని సమకూర్చింది అని జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీ. బోయ శ్రీనివాసులు గారు తెలిపారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోని వారు మళ్లీ రాజీమార్గం ద్వారా కేసులు పరిష్కరించడానికి డిసెంబర్ 13న జాతీయ లోక్ అదాలత్ కూడా ప్రజలకు అందుబాటులో ఉంటుందని ఈ సందర్భంగా తెలియజేశారు ఇట్టి అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం తమ కేసులకు ఇరు వర్గాల వాళ్ళు రాజీ పడటానికి ఎంతో ఉపయోగపడుతుందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి తెలిపారు. డిసెంబర్13న జరిగే లోక్ అదాలత్ కార్యక్రమం విజయవంతం చేయడానికి అన్ని టీములు సిద్ధంగా ఉండాలని న్యాయమూర్తులకు మరియు పోలీస్ అధికారులకు ఆదేశించారు. జాతీయ లోక్ అదాలత్ కక్షిదారులు ఉపయోగించుకునేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో న్యాయమూర్తులు బోయ శ్రీనివాసులు, సీనియర్ సివిల్ జడ్జి మరియు సెక్రటరీ డీ ఎల్ ఎస్ ఏ వింధ్య నాయక్, ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి శ్రీ బి మనోజ్, మరియు న్యాయవాదులు పాల్గొన్నారు.

## తిప్రాస్‌పల్లి ఎంపీ యుపిఎస్ పాఠశాలలో పదోన్నతి పొందిన ఉపాధ్యాయుడు, ఆర్మీ రిటైర్డ్ జవాన్‌కు ఘన సన్మానం



**ఊట్కూర్ సూర్య న్యూస్:** ఊట్కూర్ మండల పరిధిలోని ఎంపియుపిఎస్ తిప్రాస్‌పల్లి పాఠశాల ప్రాంగణంలో శనివారం సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాలలో ఎస్‌జిటిగా సేవలందించి, పదోన్నతి ద్వారా ఎస్ఏ సోషల్‌గా ఎంపికై సింగరం పాఠశాలకు బదిలీ అయిన మాణిక్ ప్రభు, అలాగే గ్రామానికి చెందిన కోళ్ల రాజుకు పాఠశాల తరపున సన్మానం అందజేశారు. కోళ్ల రాజు 2003 సెప్టెంబర్ 12న భారత ఆర్మీలో ఉద్యోగంలో చేరి, 22 సంవత్సరాల పాటు దేశ సేవలో కీలక బాధ్యతలు నిర్వహించి ఇటీవల రిటైర్ అయ్యారు. గ్రామం గర్వించే జవాన్‌గా, పాఠశాల తరపున జై జవాన్%–%జై కిసాన్ నినాదంతో ఆయనను ప్రత్యేకంగా సత్కరించారు. మాణిక్ ప్రభు గత ఐదు సంవత్సరాలుగా తిప్రాస్‌పల్లి ఎంపియుపిఎస్‌లో సేవలందించి, విద్యారంగ అభివృద్ధికి విశేషంగా కృషి చేసినట్లు ఉపాధ్యాయులు గుర్తుచేశారు. సన్మాన కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రమేశ్వర్ రెడ్డి, మాజీ సర్పంచ్ నారాయణ, డీలర్ నర్సింహా, పాఠశాల చైర్మన్ రేణుక, ఉపాధ్యాయులు గీత, పృథ్వీరాజ్, నర్సింహా రెడ్డి, రజిత, మౌనిక, గ్రామ పెద్దలు మరియు స్థానికులు హాజరయ్యారు.

## సవరప్ప మృతి పై పునః విచారణ జరిపి చట్ట పరమైన చర్యలు తీసుకోవాలి

### ఎస్పి నీ కలిసిన ముదిరాజ్ సంఘం నాయకులు



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** నారాయణపేట పట్టణానికి చెందిన మాజీ కౌన్సిలర్ మారుతి తండ్రి భక్తుల సవరప్ప మృతిపై సమగ్ర పునః విచారణ జరిపి ఆకుటుంబానికి న్యాయం చేయాలని జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు సరాఫ్ నాగరాజ్,పట్టణ అధ్యకుడు మిర్చి వెంకటయ్య,మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ కోణంగేరి హనుమంతు,మత్స్య సహకార సంఘం జిల్లా అధ్యక్షుడు కాంత్ కుమార్,గోపాల్ .శనివారం జిల్లా కేంద్రంలో జిల్లా ఎస్పి డాక్టర్ వినీత్ ను కలిసి విన్నవించారు.

## ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డిని సన్మానించిన మదనాపురం కాంగ్రెస్ నాయకులు



**మదనాపురం సూర్య:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో నవీన్ యాదవ్ భారీ మెజార్టీ తో గెలిచిన సందర్భంగా ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి ని శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చేర్మెన్ ప్రశాంత్, వెంకట్నారాయణ, వడ్డె రాములు, రాజవర్ధన్‌రెడ్డి, హనుమాన్ రావ్, మదనాపురం మండలం యూత్ అధ్యక్షులు కరాటే శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి అరుణమ్మను అభినందించిన నారాయణపేట జిల్లా ఉపాధ్యక్షులు సుంకు ఉమేష్ కుమార్



**ధన్వాడ సూర్య న్యూస్ :** రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము తో కలిసి వారం రోజుల సౌతాఫ్రికాలో అధికారిక పర్యటన ముగించుకొని కొద్దిసేపటి క్రితమే హైదరాబాద్ చేరుకున్న ఎంపీ డి కె.అరుణ భారత రాజ్యాంగ (130వ సవరణ) బిల్లు 2025 జాయింట్ పార్లమెంటరీ కమిటీ సభ్యురాలిగా ఎన్నికైన తరవాత తొలిసారి హైదరాబాద్ చేరుకున్న మహబూబ్ నగర్ ఎంపీ డి కె అరుణమ్మ పుష్ప గుచ్చం ఇచ్చి అభినందించారు ఈ కార్యక్రమంలో ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు జిల్లా నాయకులు అంజి యాదవ్ పాల్గొన్నారు.

## గుర్తుతెలియని మృతదేహం లభ్యం



**నారాయణ పేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** నారాయణపేట రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అప్పక్ పల్లి గ్రామ శివారులో శనివారం ఉదయం 8:30 గంటల సమయంలో ఒక గుర్తు తెలియని శవం గుర్తించినట్లు పోలీసులు తెలిపారు ప్రాథమిక పరిశీలనలో, మృతుని వయస్సు 30 నుండి 40 సంవత్సరాల మధ్యలో ఉండవచ్చని, మరణించి సుమారు 10 నుండి 15 రోజులు అయి ఉండవచ్చని అంచనా మృతుని శరీరంపై ఎటువంటి గుర్తింపు వస్తువులు లేదా ఆధారాలు లభించకపోవడంతో, మృతుని వివరాలు తెలియరాలేదు. దీనికి సంబంధించి సమాచారం తెలిసిన వారు వెంటనే పోలీసులను సంప్రదించాలని పేట రూరల్ ఎస్సై రాముడు తెలిపారు.

## హత్య కేసును చేదించిన పోలీసులు

**నవాబుపేట్ సూర్య న్యూస్:** ఈనెల 13వ,తేదీన మండల పరిధిలోని ఎన్మన్ గండ్ల గేటు సమీపంలో జరిగిన హత్య కేసును పోలీసులు చేధించారు.ఎస్సై విక్రమ్ తెలిపిన వివరాల ప్రకారం రంగారెడ్డి జిల్లా,ఫరూఖ్ నగర్ మండలం, ఎల్లంపల్లి గ్రామానికి చెందిన రాజశేఖర్(35)గా గుర్తించినట్లు, ప్రస్తుతం షాద్ నగర్లోని అయ్యప్ప కాలనీలో నివాసముంటున్నట్లు,హత్యకు సంబంధించిన పూర్తి వివరాలు త్వరలోనే వెల్లడిస్తామని ఎస్సై విక్రమ్ తెలిపారు.

## ఘనంగా బిర్సా ముండా జయంతి వేడుకలు



**నవాబుపేట్ సూర్యన్యూస్:** ఆదివాసీ తొలిపోరాట యోధుడు బిర్సా ముండా 150వ, జయంతి వేడుకలు, మండల పరిధిలోని కాకర్లపహాడ్, కొండాపూర్, ఊరంచుతండాలలో శనివారం తహసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో జయరాం నాయక్,ఎంపీఓ గోవింద్ రెడ్డిల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బిర్సా ముండా చిత్రపటానికి పూలమాలలు సమర్పించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ బిర్సా ముండా బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగాగిరిజనుల హక్కులకోసం పోరాడారని,ఆయనను గిరిజనులు" బిర్సా భగవాన్"(దేవుడు)అని పిలుస్తారని. భారత ప్రభుత్వం నవంబర్ 15న'జన్జాతీయ గౌరవ్ దివస్'(గిరిజన గర్వ దినోత్సవం)గా ప్రకటించిందని అన్నారు. ఆర్ఐ రామాంజనేయులు, మైసమ్మ ఆలయ కమిటీ చైర్మన్ జగన్మోహన్ రెడ్డి,మాజీ మైసమ్మ ఆలయ కమిటీ చైర్మన్ గోపాల్,కొండాపూర్ మాజీ సర్పంచ్ యాదయ్య, మైనుద్దీన్, సంతోష్ నాయక్,ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, గిరిజనులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఒక్క ఉప ఎన్నిక ఓడినా... రానున్నది బిఆర్ఎస్ ప్రభుత్వమే

### మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు వెపూర్ రాములు



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** రాష్ట్రం లో జరిగిన ఒక్క ఉప ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ గెలిచిన అంత మాత్రాన కార్యకర్తలు ఎలాంటి నిరుత్సా హానికి గురి కావద్దని రానున్నది బి ఆర్ ఎస్ ప్రభుత్వ మేనని అన్నారు.శనివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ జూబ్లీ హిల్స్ లో అధికార కాంగ్రెస్ అధికార ఉత్వినియోగం,డబ్బులు పంచి ఎన్నికల్లో గెలిచిందని అన్నారు.వాస్తవానికి ఈ ఉప ఎన్నికల్లో నైతికంగా గెలిచింది బి ఆర్ఎస్ అన్నారు.ఒక్క హామీని అమలు చేయకుండా అధికార దుర్వినియోగం చేసి మంత్రులు,ఎమ్మెల్యేలు మకాం వేసి ప్రజలను భ్యాబాంత్లకు గురి చేసి ప్రలోబాపెట్టి దౌర్జన్యంగా గెలిచారని అన్నారు.ఒక్క సీటు కోల్పోయిన ఏమి ఫరాక్ పడదని అన్నారు.ప్రజలను మోసం చేసిన ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి సాధారణ ఎన్నికల్లో గుణపాఠం తప్పదని హెచ్చరించారు.

## తెలకపల్లిలో బిజెపి నాయకుల సంబరాలు



**తెలకపల్లి సూర్య న్యూస్ :** తెలకపల్లి నెహ్రూ చౌరస్తాలో శనివారం బిజెపి నాయకులు విజయోత్సవ సంబరాలు చేశారు, బీహార్ రాష్ట్రం ఎన్నికల్లో బిజెపి అఖండ విజయం సాధించడం పై బాణాసంచ కాల్చి మిఠాయిలు పంచారు తెలకపల్లి మండల బిజెపి అధ్యక్షులు మంధ చిన్నారెడ్డి జిల్లా కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు కొసిరెడ్డి రమణారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి కొత్తపల్లి రవికుమార్ రెడ్డి మండల మాజీ అధ్యక్షులు గన్నోజ్ నరేంద్ర చారి సీనియర్ నాయకులు ఆకుల కృష్ణయ్య పిట్టల ఆంజనేయులు కొత్త అనిల్ రావు జూలూరి భీమయ్య చంద్రమౌళి గుర్రం ఆంజనేయులు రెడ్డి కనుక రమేష్ నేరేడు కొమ్ము శివ రుకమయ్యభాస్కర్ గౌడ్ వట్టేపు మల్లికార్జున్ అమరేందర్ రెడ్డి దారంగుల రాజు లు పాల్గొన్నారు.

## బీసీ బాలుర వసతి గృహాన్ని సందర్శించిన ఎమ్మెల్యే



**కల్వకుర్తి సూర్య న్యూస్ :** కల్వకుర్తి మున్సిపాలిటీలోని స్టేడియం గ్రౌండ్ ఉన్న మహాత్మ జ్యోతి బా ఫూలే బాలుర వసతి గృహాన్ని శనివారం కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి స్థానిక నాయకులతో కలిసి సందర్శించారు. ఇటీవల గెస్ట్ లెక్చరర్ విద్యార్థులను చితకబాదిన విషయం మరవక ముందే మరో విద్యార్థికి తలకు తీవ్ర గాయం కావడంపై ఎమ్మెల్యే తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు, విద్యార్థులకు ఏమి జరిగినా ఎలాంటి సమాచారం ఇవ్వకుండా వ్యవహరిస్తున్న ప్రిన్సిపల్ పై ఎమ్మెల్యే తీవ్రంగా మండిపడ్డారు, ఇలాంటి ఘటనలు మళ్లీ పునరావృతం అయితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆయన వెంట పొల్యూషన్ కంట్రోల్ బోర్డు మెంబర్ ఠాకూర్ బాలాజీ సింగ్, కమిషనర్ మహమ్మద్ షేక్, నాయకులు ఆనంద్ కుమార్, సురేందర్ రెడ్డి, సంజీవ్ యాదవ్, జిల్లెల్ల రాములు, రమకాంత్ రెడ్డి, సంతు యాదవ్, దున్న సురేష్, తదితరులు ఉన్నారు.

## బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎంఎల్ఏ



**అడ్డాకుల, సూర్య న్యూస్ :** అడ్డాకుల మండల మాజీ కో అప్షన్ సభ్యుడు ఖాజ గోరి తల్లి గౌసియా బేగం కొన్ని రోజుల క్రితం చనిపోవడం తో శనివారం అడ్డాకుల మండల కేంద్రంలో వారి కుటుంబ సభ్యులను దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు.

## వల్లంపల్లిలో విద్యాభివృద్ధికి మన్నె చంద్రశేఖర్ విరాళం



**ఊట్కూర్ సూర్య న్యూస్ :** ఊట్కూర్ మండల పరిధిలోని వల్లంపల్లి గ్రామానికి చెందిన మన్నె చంద్రశేఖర్ మనుమడు మన్నె కురుమన్నోల అభిజయ్ జన్మదిన వేడుకలను స్థానిక పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల సహాయనిధికి మరియు విద్యాభివృద్ధికి తనవంతుగా 2001 రూపాయలు అందజేశారు. ప్రధానోపాధ్యాయులు సుజాత, మన్నె చంద్రశేఖర్ చేసిన ఈ సత్కార్యానికి కృతజ్ఞతలు తెలుపుతూ, ఆయన పాఠశాల పట్ల చూపిస్తున్న అభిమానాన్ని ప్రశంసించారు.ఇటీవలి కాలంలో గ్రామంలోని తల్లిదండ్రులు తమ పిల్లల జన్మదిన వేడుకలను పాఠశాలలో జరుపుతూ, పాఠశాల అభివృద్ధికి తోచిన విధంగా ఆర్థిక సహాయం అందజేయడం మంచి అభివృద్ధి దిశగా ఉన్నదని ఉపాధ్యాయులు అభినందించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శశిధర్ రెడ్డి, సత్యపాల్, ఇందిరాదేవి తదితరులు పాల్గొన్నారు.

## బిర్సముండ 150 జయంతి ఉత్సవాలు



**మద్దూరు సూర్యన్యూస్:** కొత్తపల్లి మండలపరిధిలోని నిడ్జింత గ్రామపంచాయతీ కార్యదర్శి వెంకటేష్ ఆధ్వర్యంలో బీర్సముండా 150వ జయంతి సందర్భంగా గ్రామపంచాయతీ కార్యాలయంలో ఘనంగా నివాళు లు అర్పించడం జరిగింది, ఇట్టి కార్యక్రమంలో జీపీఓ శివప్ప, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్లు, డీలర్ పాండు నాయక్, ఫీల్డ్ అసిస్టెంట్ సుధాకర్ రెడ్డి మరియు గ్రామస్తులు అంజిలయ్య, శ్రీనివాస్ రెడ్డి, సీతారాం నాయక్, చెన్నార్లు కృష్ణారెడ్డి, కరోబార్ శ్రీనివాసులు, శ్వేతా గ్రామపంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాదులో డాక్టర్ వివేక్ వెంకటస్వామిని కలిసిన జాతీయ మాలల ఐక్య వేదిక రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ : గ్యాంగ్ హన్మంతు



**దామరగిద్ద సూర్య న్యూస్ :** కార్మిక ఉపాధి కల్పన,మైనింగ్ శాఖ మంత్రి డాక్టర్ వివేక్ వెంకటస్వామిని హైదరాబాద్ లోని సోమాజిగూడ లో జాతీయ మాలల ఐక్య వేదిక రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గ్యాంగ్ హన్మంతు ఘనంగా తన నివాసంలో కలిసి సన్మానించడం జరిగింది. పలు విషయాలపై చర్చించారు. అయితే మంత్రి సానుకూలంగా స్పందించినందుకు, ధన్యవాదాలు తెలిపారు.

## గోడపత్రికను ఆవిష్కరించిన ముదిరాజ్ నేతలు



**మహబూబ్ నగర్, సూర్య ప్రతినిధి:** నవంబర్ 21న "ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం గోడపత్రికను ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పెద్ద విజయ్ కుమార్ ముదిరాజ్ జిల్లా అధ్యక్షుడు మెట్టుకాడి ప్రభాకర్ ముదిరాజ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ "పల్లె పల్లెకు ముదిరాజ్ జెండా- ముదిరాజ్ ఆత్మగౌరవ ఎజెండా" ముదిరాజులే మత్స్యకారులు అనే నినాదంతో ప్రపంచమత్స్యకారుల దినోత్సవం నవంబర్ 21, 2014 నాడు ఆవిర్భవించిందనీ "ఆవిర్భావం నాటి నుండి నేటి వరకు ప్రభుత్వంను మెప్పించి, ఒప్పించి తెలంగాణ ప్రభుత్వం మత్స్యకారుల జీవితాలలో గణనీయ మార్పులు తీసుకొనివచ్చిన తెలంగాణ ముదిరాజ్ మహాసభ ప్రతి ముదిరాజ్ గుండెను తాకిందనీ అనటంలో ఎటువంటి సందేహం లేదన్నారు. గత 68 సంవత్సరాలకు భిన్నంగా 11 సంవత్సరాల ప్రయాణంలో సాధించినవి కొన్నయినా సాధించాల్సింది ఎంతో ఉంది. అందుకోసం తెలంగాణ ముదిరాజ్ మహాసభ జెండాను ముదిరాజుల ఎజెండాను బలంగా ముందుకు తీసుకొనిపోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రతి గ్రామంలో పట్టణంలో జిల్లా కేంద్రం, రాష్ట్ర కేంద్రంలో ముదిరాజ్ జెండా ఎగరవేస్తామని ర్యాలీలు సంబరాలతో "తెలంగాణ ముదిరాజ్ మహాసభ 11వ వార్షికోత్సవ వేడుకలు" మరియు ప్రపంచ మత్యకారుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు.

## నూతనంగాగా నియమితులైన మత్స్య శాఖ జిల్లా అసిస్టెంట్ డైరెక్టర్‌ను సన్మానించిన మత్స్య పారిశ్రామిక సహకార సంఘం నాయకులు



**నాగర్ కర్నూల్,సూర్య న్యూస్:** నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రం సమీకృత కార్యాలయల సముదాయంలో మత్స్య శాఖ కార్యాలయంలో... శనివారము నాగర్‌కర్నూల్ జిల్లా ఫిషరీస్ డిపార్ట్మెంట్ నూతనంగా గా బాధ్యతలు చేపట్టిన అసిస్టెంట్ డైరెక్టర్ బి. నరసింహారావును జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం అందజేసి శు భాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల మండల అధ్యక్షుడు గూళ్ళ హరికృష్ణ ముదిరాజ్, కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు తెప్ప రుద్రయ్య, నాగర్ కర్నూల్ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు బచ్చలి వెంకటయ్య, ఉపాధ్యక్షుడు ఆఫీస యాదయ్య, డైరెక్టర్ తవిటి నరసింహ ,తెప్ప శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## అసమాన సహజ కవి అందెశ్రీ

**- అందెశ్రీ సంస్మరణ సభలో వక్తలు , కవుల నివాళులు**

**- పిల్లలమర్రి బాలోత్సవం బ్రోచర్ విడుదల**



**పాలమూరు సూర్య న్యూస్:** జీవితంలో దుర్భర దారిద్రాన్ని అనుభవించినా.. చక్కని తన పాటలతో సమాజాన్ని చైతన్యపర్చిన అసమాన సహజ కవి అందెశ్రీ అని పిల్లలమర్రి బాలోత్సవ కమిటీ, ప్రముఖ స్త్రీ వ్యాధుల నిపుణులు డా. ప్రతిభ కొనియాడారు. జిల్లా కేంద్రంలోని రెడ్ క్రాస్ సమావేశ మందిరంలో పిల్లలమర్రి బాలోత్సవ కమిటీ ఆధ్వర్యంలో శనివారం సహజ కవి అందెశ్రీ సంస్మరణ సభ, కవితా నీరాజన కార్యక్రమం లో పలువురు కవులు వక్తలు పాల్గొని తెలంగాణ ఉద్యమంలో, తెలుగు సాహిత్యంలో అందెశ్రీ కృషిని వక్తలు కొనియాడారు. జిల్లాకు చెందిన పలువురు కవులు తమ కవితల ద్వారా అందెశ్రీ కి నీరాజనాలు అర్పించారు. అనంతరం పిల్లలమర్రి బాలోత్సవం నాలుగవ పిల్లల జాతర బ్రోచర్ ను ఆవిష్కరించారు. పిల్లలమర్రి బాలోత్సవం అధ్యక్షులు బెక్కం జనార్ధన్ జరిగిన ఈ కార్యక్రమాలలో కమిటీ కార్యనిర్వాహక కార్యదర్శి వీరాంజనేయులు, సీనియర్ సిటిజన్ ఫోరం అధ్యక్షులు సురభి జగపతిరావు, తెలంగాణ సాహితీ వేదిక అధ్యక్షులు ఖాజా మైనదిన్, కార్యదర్శి ప్రమోద్ కుమార్, ప్రముఖ విద్యావేత్త లక్ష్మణ గౌడ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# వందేళ్ల ఘన చరిత్ర సిపిఐ పార్టీ

**- రాష్ట్ర శతాబ్ది ఉత్సవాల బస్సు జాతను ప్రారంభించిన సిపిఐ జాతీయ కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకటరెడ్డి.**

**- కమ్యూనిస్టులు లేని దేశాల్లో పెట్టుబడిదారులదే రాజ్యం.**

**- సిపిఐ ఎమ్మెల్సీ నెల్లకంటి సత్య.**

**- ప్రజా సమస్యలు పరిష్కారం కావాలంటే కమ్యూనిస్టు జెండాను ప్రతి ఒక్కరు పట్టాలి.**

**- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.బాల నరసింహ**





**గద్వాల టౌన్ సూర్య న్యూస్:** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ వందేళ్ల సందర్భంగా నిర్వహించే రాష్ట్ర బస్సు జాతను గద్వాల జిల్లా కేంద్రంలో శనివారం నాడు సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకట్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. సిపిఐ పార్టీ శతాబ్ద ఉత్సవాల సందర్భంగా జిల్లా కేంద్రంలోని పాత బస్టాండ్ సమీపంలో సిపిఐ బహిరంగ సభను సిపిఐ జిల్లా కార్యదర్శి ఆంజనేయులు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జాతియా కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకటరెడ్డి, సిపిఐ పార్టీ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం గారు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాల్ నరసింహులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...గద్వాల పోరాటాల నడిగడ్డ అని వీరయోధులను కన్నా గడ్డయని అందుకే ఇక్కడ నుంచి రాష్ట్ర బస్సు జాతను ప్రారంభించడం జరుగుతుందన్నారు. అలాగే ప్రతి వ్యక్తి సిపిఐ జెండాను పట్టి నడిగడ్డ సమస్యలపైన పోరాడాలన్నారు. కమ్యూనిస్టు పార్టీల పోరాటంతోనే రాష్ట్రములో కేంద్రంలో పాలకుల అరాచకాన్ని తిప్పికొట్టడం సాధ్యం అన్నారు.సిపిఐ ఏర్పడిన వందేళ్ళలో ఈ దేశంలో ఉండే సామాన్యులు పేద ప్రజలు, కార్మికులు ,రైతులు, ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై నిరంతరం పోరాటం చేసిన ఘనత సిపిఐ పార్టీది అన్నారు.ఈ దేశాన్ని బ్రిటిష్ వారి పాలన నుంచి విముక్తులను చేసిందని,తెలంగాణ నైజం విముక్తి కై పోరాడి రాచరిక పాలన నుంచి విముక్తి చేసిందన్నారు నేటికీ ప్రజా సమస్యల కోసం అనేక పోరాటాలు చేసిందని, పెట్టుబడుదారులు, భూస్వాముల చేతిలో పేద ప్రజలు అనేక ఇబ్బందులను ఎదుర్కొనే వారని, ఎలాగైనా భూస్వామ్య వ్యవస్థను అంతం చేయాలని సిపిఐ అనేక పోరాటాలు చేసి సామాన్య ప్రజలను బానిసత్వం నుంచి విముక్తి చేసిందన్నారు.పేదల కోసం దున్నే వాడికి భూమి కావాలని అనేక భూములను దానం చేసిన ఘనత సిపిఐ ది అన్నారు.నేడు కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం బడా పెట్టుబడిదారులతో చేతులు కలిపి మన దేశ భవిష్యత్తును ఆటంకంలోకి పెడుతుందని మండపడ్డారు. దేశం సమైక్యంగా ఉండకుండగా మతం పేరుతోటి వర్గాలుగా విభజించి మెజార్టీ వర్గం ఓట్లతోటి చిరకాలంగా అధికారంలో ఉండాలని అందుకో మతవిద్వేషాలని పెంచి పోషిస్తుంది అన్నారు. పేద ప్రజలను వెట్టి చాకిరి నుంచి విముక్తి చేయాలని అనేక పోరాటాలు నిర్వహించి, విజయాలు సాధించడం జరిగిందనీ గుర్తుచేసారు.భవిష్యత్తులో ప్రజా ఉద్యమాలు నిర్మించేందుకు దేశాన్ని సమైక్యంగా నిర్మించేందుకు పార్టీని బలోపేతం చేసేందుకు ఈ యొక్క వందేళ్ళ బస్సుజాత కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని అలాగే వందేళ్ళ సిపిఐ ఉత్సవాలలో భాగంగా డిసెంబర్ 26వ తేదీన తెలంగాణ రాష్ట్రం ఖమ్మం జిల్లాలో ఐదు లక్షల మంది తో భారీ బహిరంగ సభను నిర్వహించడం జరుగుతుందని ఈ యొక్క సభకు ప్రపంచ దేశాల నుంచి ఇతర రాష్ట్రాల నుంచి కమ్యూనిస్టు మేధావులు హాజరవుతారని,కావున అధిక సంఖ్యలో ప్రజలు వచ్చి, ఖమ్మంలో జరిగే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రంగన్న ఆశన్న అలాగే నాగర్ దొడ్డి వెంకట రాములు ప్రభాకర్ సిపిఎం జిల్లా కార్యదర్శి వెంకటస్వామి సిపిఐ జిల్లా సమితి సభ్యులు సిపిఎం జిల్లా కార్యదర్శి వెంకటస్వామిరంగన్న,ఆశన్న, చెన్నయ్య,రవి,నాగార్జున,ఏఐవైఎఫ్ నాయకులు పరమేష్, ఏఐఎస్ఎఫ్ నాయకులు ప్రవీణ్, వీరేశ్, భరత్,గురుస్వామి, భీమేశ్,తిరుమలేశ్ కార్మిక సంఘాల నాయకులు నారాయణ, ప్రభుదాసు, తిమ్మప్ప తదితర నాయకులు పాల్గొన్నారు.

# మాలల రణభేరి మహాసభ విజయవంతం చేయాలని పిలుపు

**- ఊట్కూర్ మండలంలోని కొల్లూరులో మాల మహానాడు కరపత్రం విడుదల**



**ఊట్కూర్ సూర్య న్యూస్ :** ఊట్కూర్ మండల పరిధిలోని కొల్లూరు గ్రామంలో మాల మహానాడు జిల్లా అధ్యక్షులు కె. నారాయణ ఆధ్వర్యంలో నవంబర్ 23న హైదరాబాద్‌లో జరగనున్న మాలల రణభేరి మహాసభను విజయవంతం చేయాలని పిలుపునిస్తూ కరపత్రాలను విడుదల చేశారు.ఈ సందర్భంగా మాల మహానాడు జాతీయ అధ్యక్షులు జి. చెన్నయ్య, రాష్ట్ర అధ్యక్షులు బూర్గుల వెంకటేశ్వర్లు గార్ల పిలుపు మేరకు మాలల చైతన్య యాత్రలో భాగంగా ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణలో సుప్రీంకోర్టు సూచనలను పాటించకుండానే 2011 జనాభా లెక్కల ఆధారంగా వర్గీకరణ చేసి మాలలకు అన్యాయం చేసిందని ఆరోపించారు. రోస్టర్ పాయింట్ల కేటాయింపులో కూడా కుట్రపూరితంగా వ్యవహరించారని మండిపడ్డారు.ప్రస్తుతం గ్రూప్-3లో ఉన్న మాలలకు కేవలం 5 శాతం కేటాయించగా, గ్రూప్-1లో ఉన్న 1 శాతం కంటే తక్కువ రిజర్వేషన్ లభించడం విచారకరమని విమర్శించారు. ఈ అన్యాయానికి వ్యతిరేకంగా మాలలు ఐక్యంగా తిరగబడి నవంబర్ 23న సరూర్‌నగర్ స్టేడియంలో జరగనున్న మాలల రణభేరి మహాసభకు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.వారి ప్రధాన డిమాండ్లు ఇలా ఉన్నాయి ఃసుప్రీంకోర్టు సూచనలకు విరుద్ధంగా చేపట్టిన ఎస్సీ వర్గీకరణను ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలి.రోస్టర్ పాయింట్ల కేటాయింపును పునఃసమీక్షించి జీవో 99లో సవరణ చేయాలి.చేవెళ్ల డిక్లరేషన్ ప్రకారం ప్రస్తుత జనాభా లెక్కల ఆధారంగా ఎస్సీల రిజర్వేషన్ శాతాన్ని పెంచాలి.పెండింగ్‌లో ఉన్న ఎస్సీ విద్యార్థుల స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేయాలి.మాల కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసి 1000 కోట్ల నిధులు కేటాయించాలి.ఎస్సీ సబ్‌ప్లాన్ నిధుల వినియోగంపై శ్వేత పత్రం విడుదల చేసి, నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై చర్యలు తీసుకోవాలి.ఈ కార్యక్రమంలో మాల మహానాడు కార్యకర్తలు, గ్రామ పెద్దలు నర్సిములు, వెంకటప్ప, తిమ్మప్ప, సింగారం శీను, బాలు, అడిగప్ప, నరేష్, పెద్ద పెంటప్ప, హనుమంతు, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# స్థానికేతరులతో ఉపాధి కోల్పోతున్నాం : పిఓపి వర్కర్స్ అసోసియేషన్




**మహబూబ్ నగర్,సూర్య ప్రతినిధి:** పాలమూరు జిల్లాలో పనిచేస్తున్న పిఓపి కార్మికులు స్థానికేతురుల వల్ల తమ ఉపాధి కోల్పోతున్నామని పాలమూరు పిఓపి వర్కర్స్ అసోసియేషన్‌ఆందోళన వ్యక్తం చేశారు శనివారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని ఎమ్మెస్ ఫంక్షన్ హాల్ లో పిఓపి వర్కర్స్ అసోసియేషన్ మహబూబ్ నగర్ జిల్లా ఆధ్వర్యంలో కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు ప్రధాన డిమాండ్లను ప్రభుత్వం ముందు ఉంచారు. అన్ని పిఓపి కార్మికులకు లేబర్ కార్డు మరియు ఈశ్రం కార్డు జారీ చేయాలి.. పని స్థల ప్రమాదాలకు ప్రభుత్వం నుండి పూర్తి రక్షణ కల్పించాలి.. పిఓపి కార్మికుల నిత్య వేతనంపై ఖచ్చితమైన నిబంధనలు ఉండాలి. కార్మికుల కుటుంబాలకు ఆరోగ్య మరియు విద్యా సదుపాయాలు కల్పించాలి. పిఓపి కార్మిక సంక్షేమ నిధి ఏర్పాటు చేయాలి. యూనియన్ కు శాశ్వత కార్యాలయం మంజూరు చేయాలి అని వారి డిమాండ్లను తెలిపారు. యూపీ, హైదరాబాద్, ఉత్తర ప్రదేశ్, బీహార్ , రాజస్థాన్ పలు రాష్ట్రాల నుంచి వచ్చి మహబూబ్నగర్ జిల్లాలో తక్కువ రేట్ లకు పనిచేస్తూ అలాగే బిల్డర్లు కాంట్రాక్టర్లు కూడా స్థానికులకు కాకుండా ఇతర రాష్ట్రాల వారికే పని అప్పజెప్పడం వల్ల ఉపాధిని కోల్పోతున్నాం అన్నారు. తక్కువ ధరకే నాణ్యత లేకుండా పని చేస్తున్నారని తెలిసి కూడా వారికే పనిని అప్పజెప్పడం పై పిఓపి వర్కర్స్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.. అలాగే స్థానికులకు ఉపాధి కల్పించేలా బిల్డర్లు మరియు నూతన గృహాలు ఏర్పాటు చేసుకునేవారు స్థానికులకు ఇవ్వాలని వారు కోరుతున్నారు. గతంలో మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో సంఘ భవనానికి 500 గజాల భూమి మంజూరు చేశారు కానీ దీనికి సంబంధించిన పత్రం అందివ్వలేదని ప్రస్తుత ఎమ్మెల్యే ఎన్ యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో భవనం ఏర్పాటుకు కృషి చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ఎండి సుహేల్ అహ్మద్ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి యూనిస్ జిల్లా ట్రెజరర్ కృష్ణ రావుల ప్రధాన కార్యదర్శి నవాబ్ ఖాన్ కార్యదర్శి కొల్లి వెంకటేష్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎండి హైమద్ కార్యవర్గ సభ్యులు మోసిన్ ఇక్బాల్ ఎండి ముర్షిద్ ఎండి రఫీ లాలు కొల్లి శీను తదితరులు పాల్గొన్నారు.

## నూతనంగాగా నియమితులైన మత్స్య శాఖ జిల్లా అసిస్టెంట్ డైరెక్టర్ ను సన్మానించిన మత్స్య పారిశ్రామిక సహకార సంఘం నాయకులు





**నాగర్ కర్నూల్,సూర్య న్యూస్:** నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రం సమీకృత కార్యాలయల సముదాయంలో మత్స్య శాఖ కార్యాలయంలో శనివారము నాగర్ కర్నూల్ జిల్లా ఫిషరీస్ డిపార్ట్మెంట్ నూతనంగా గా బాధ్యతలు చేపట్టిన అసిస్టెంట్ డైరెక్టర్ బి. నరసింహారావును జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల మండల అధ్యక్షుడు గూళ్ళ హరికృష్ణ ముదిరాజ్, కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు తెప్ప రుద్రయ్య, నాగర్ కర్నూల్ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు బచ్చలి వెంకటయ్య, ఉపాధ్యక్షుడు ఆఫీస యాదయ్య, డైరెక్టర్ తవిటి నరసింహ ,తెప్ప శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంటు జాయింట్ కమిటీ సభ్యురాలు గా ఎన్నికైన అరుణమ్మకూ అభినందనలు

### -కేంద్ర ప్రభుత్వ సహాయ న్యాయవాది రఘువీర్ యాదవ్



**నారాయణ పేట టౌన్ సూర్య న్యూస్ :** 130 రాజ్యాంగ సవరణ (ప్రధాని ముఖ్యమంత్రి లతో సహా 30 రోజులపాటు జైల్లో ఉంటే పదవుల రద్దు) బిల్లు, జమ్ము కాశ్మీర్ తదితర కేంద్రపాలిత ప్రాంతాల నియోజకవర్గాల ప్రాదేశిక సరిహద్దుల సవరణ బిల్లు లకై ఏర్పాటైన జాయింట్ పార్లమెంటరీ కమిటీ సభ్యురాలిగా పాలమూరు పార్లమెంటు సభ్యురాలు డీకే అరుణమ్మ ఎన్నుకోవడం అభినందనియమని కేంద్ర ప్రభుత్వ సహాయ న్యాయవాది రఘువీర్ ఒక ప్రకటనలో తెలిపారు ఇప్పటికే బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలుగా, సేవలందిస్తున్న అరుణమ్మాకు గతంలో మహిళా బిల్లు విషయంలో వక్ఫ్ బోర్డుచట్ట సవరణ బిల్లు జెపిసి సభ్యురాలుగా సమర్థవంతంగా విధులు నిర్వహించిందన్నారు నారాయణపేట జిల్లా ప్రజల తరఫున అభినందనలు తెలియజేశారు అంతేకాకుండా కృష్ణ వికారాబాద్ రైల్వే లైన్ తో పాటు ఈరోజు కొత్తగా కురుమూర్తి రైలు ఓవర్ స్టేజ్ అధినేత్రించడం దేవరకద్ర రైల్వే స్టేషన్ తదితర అంశాలను మంజూరు ఎంపి ఘనత అన్నారు కార్యక్రమంలో వెంకటయ్య ముదిరాజ్ జిల్లా ఓబీసీ మోర్చా మాజీ అధ్యక్షులు శ్యాంసుందర్ గౌడ్ జిల్లా బిజెపి గీతమోర్చా మాజీ కన్వీనర్ పాల్గొన్నారు.

## గన్ని బ్యాగుల కోసం రైతుల ధర్నా



**మద్దూరు సూర్య న్యూస్ :** ఉమ్మడి మద్దూరు మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా రైతుల కోసం వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభం చేసింది. మన్నపూర్ గ్రామానికి చెందిన రైతులు తమ గ్రామంలో వరి కొనుగోలు కేంద్రలు ఏర్పాటు చేసి 30 రోజులకు కావస్తున్న గన్ని బ్యాగుల కొరత వల్ల రైతులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని వెంటనే రైతులకు అందుబాటులో గన్ని బ్యాగులు ఉండేటట్లు ఆ శాఖ అధికారులు స్పందించాలని మద్దూర్ నుండి మహబూబ్నగర్ వెళ్లే రహదారి పై నిరసన కార్యక్రమం చేపట్టారు. రైతుల నిరసన కార్యక్రమానికి కొత్తపల్లి మండల బిఆర్ఎస్ నాయకులు మద్దతు తెలిపారు,ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం నిలబెట్టుకోవాలి.


**- సిఐటియు జిల్లా అధ్యక్షులు బి, ఆంజనేయులు.**



**కల్వకుర్తి సూర్యన్యూస్:** మధ్యాహ్నభోజన పథకం కార్మికులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు బి, ఆంజనేయులు ప్రభుత్వాన్ని కోరారు.మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ జిల్లా మహాసభ శనివారం కల్వకుర్తి పట్టణంలోని సిఐటియు కార్యాలయంలో సిఐటియు జిల్లా నాయకులు బి. శివరాములు అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశంలో బి. ఆంజనేయులు మాట్లాడుతూ మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు ఇస్తున్నటువంటి గౌరవ వేతనం 2000 వారికి వచ్చే బిల్లులు వారి అకౌంట్లో ఎప్పుడు పడుతాయో ఎన్ని నెలలకు పడతాయో తెలియని పరిస్థితి నెలకొందన్నారు, మధ్యాహ్న భోజన పథకం కార్మికులను ఏ పార్టీ అధికారంలో వచ్చినప్పటికీ శ్రమ దోపిడీకి గురి చేస్తున్నారని అన్నారు, వడ్డీ లేని రుణాలు సబ్సిడీ గ్యాస్ పెండింగ్ లేకుండా బిల్లులు చెల్లించాలని అనేకసార్లు అనేక రూపాల్లో ధర్నాలు చేస్తున్నప్పటికీ ఏ ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు, ఇప్పటికైనా ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం మధ్యాహ్న భోజనం పథకం కార్మికులకు నెలకు పదివేలు వేతనం ఇవ్వాలని సంవత్సరానికి రెండు జతలు దుస్తులు మరియు పిఎఫ్ ,ఈఎస్ఐ సౌకర్యం కల్పిస్తూ సబ్సిడీ గ్యాస్ వడ్డీ లేని రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు, ఈనెల 17, 18 తేదీలలో రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం లో మధ్యాహ్న భోజనం పథకం కార్మికుల రాష్ట్ర మహాసభ జరగబోతుందని ఆ మహాసభలో మధ్యాహ్న భోజనం పథకం కార్మికుల సమస్యలపై చర్చించి రాబోయే రోజుల్లో వారి సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వంపై ఆందోళన చేపడుతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు మాసమ్మ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బి.బాలస్వామి సిఐటియు నాయకులు విజయ్ గౌడ్, మధ్యాహ్న భోజన పథకం కార్మికుల సంఘం జిల్లా నాయకురాలు నిర్మల, శాంతమ్మ, స్రవంతి, చంద్రకళ,జహీదా యాదమ్మ తదితరులు ఉన్నారు.

## ఎస్సీ హాస్టల్ వార్డెన్ విద్యార్థిని కొట్టిన ఘటనపై ఏఎస్ ఎడబ్ల్యుఓ విచారణ





**లింగాల,సూర్య న్యూస్ :** మండల కేంద్రంలోని ఎస్సి బాలుర వసతి గృహంలో వార్డెన్ శుక్రవారం రాత్రి ఓ విద్యార్థిని చితకబాది న ఘటనపై శనివారం ఏఎస్ డబ్ల్యుఓ పాండు నాయక్ విచారణ నిర్వహించారు. వివరలలోకి వెళ్ళితే లింగాల మండల పరిధి లోని అవుసలికుంట గ్రామానికి చెందిన తరుణ్ స్థానిక సాంఘిక సంక్షేమ వసతి గృహంలో ఉంటూ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్నాడు.శుక్రవారం రాత్రి హాస్టల్ వార్డెన్ కర్రతో విద్యార్థి వీపుపై కొట్టగా వాతలు పడ్డాయి.విద్యార్థి తరుణ్ రాత్రి వేళలో హాస్టల్ ప్రాంగణం వీడి బయట తిరుగుతుండడంతో ఎంత నచ్చజెప్పిన తన ప్రవర్తన మార్చుకోకపోవడంతో క్రమశిక్షణ చర్యలో భాగంగా మందలించినట్లు వార్డెన్ వెల్లడించారు.విషయం తెలుసుకున్న ఏఎస్ డబ్ల్యూఒ పాండు నాయక్ శనివారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుకుంటున్న బాధిత విద్యార్థి తరుణ్ తో పాటు ఉపాధ్యాయులతో మాట్లాడారు వివరాలు సేకరించారు. అనంతరం హాస్టల్లో సందర్శించి హాస్టల్లో ఉన్న వసతులు, విద్యార్థులకు అందుతున్న భోజనం, రిజిస్టర్లను తనిఖీ చేశారు. విద్యార్థిని కొట్టిన సంఘటనపై హాస్టల్ వార్డెన్ తో మాట్లాడి విచారించారు.తమ విచారణ నివేదికను జిల్లా అధికారులకు సమర్పిస్తానని ఏ ఎస్ డబ్ల్యూ ఓ తెలిపారు.

# ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు





**కృష్ణ సూర్య న్యూస్ :** మండలంలోని ముడుమాల్ ప్రాథమిక పాఠశాలలో శనివారం బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా పేరెంట్ టీచర్స్ మీటింగ్ తో పాటు ఇంకా ఆరెటర్స్ క్లబ్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఆనంతరం పండిత్ జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పాటలు, ఉపన్యాసాలు, నాటికలు, నృత్యా సాంస్కృతిక కార్యక్రమాలు, విద్యాసంధిత అంశాలలో పలుప్రదర్శనలు చూపరులను ఆకట్టుకున్నాయి. అనంతరం ఆయా పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానోపాధ్యాయులు ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. పిల్లల చదువుపట్ల విద్యార్థుల తల్లిదండ్రులు ఇంటి దగ్గర ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియు టీఎస్ జిల్లా అధ్యక్షులు జనార్దన్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు డీ. శేఖర్, ఉపాధ్యాయులు భారతి, రవికుమార్, ఆస్మా నిషాత్, జ్యోతి, పద్మావతమ్మ, వాలంటీర్ శిరీష, శ్రావణి, గ్రామ ప్రజలు రాఘవేంద్ర , భీమశంకర్ ,తమ్మప్ప, వెంకటేష్, శ్రీనివాస్ ,నరసింహ హనుమన్న ,కృష్ణయ్య, బాలరాజ్ ,తిమ్మప్ప ,రామప్ప, మారెప్ప ,మాలప్ప ,తిమ్మప్ప, గోపాల్ , విద్యార్థులు,విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి ప్రసంగాన్ని ప్రత్యక్షంగా వీక్షించిన ఉపాధ్యాయులు, విద్యార్థులు





**మహబూబ్ నగర్, సూర్య ప్రతినిధి:** జిల్లాలో ని గిరిజన వసతి గృహ ఉపాధ్యాయులు , విద్యార్థులు, గిరిజన యూత్ ట్రైనింగ్ సెంటర్, మహబూబ్ నగర్ లో శనివారం “జన్ జాతీయ గౌరవ దివస్” పురస్కరించుకొని ఆదివాసీ ప్రజా నాయకుడు భగవాన్ బిర్సా ముండా జయంతి ఉత్సవాల ముగింపు సందర్భంగా ఆన్లైన్ ద్వారా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రసంగాన్ని వీక్షించారు. భగవాన్ బిర్సా ముండా చేసిన త్యాగాలను పోరాటాలను తెలుసుకున్నారు. ఇట్టి కార్యక్రమంలో ప్రధాన మంత్రి మాట్లాడుతూ పీఎం జన్ మన్ మరియు దర్తీ ఆభా కార్యక్రమం ద్వారా గిరిజనులకు వారి అభివృద్ధి కొరకు కోట్లాది రూపాయలు విడుదల చేయడం జరిగిందని మరియు వీరికి విద్య, ఆరోగ్యం, త్రాగునీరు ఉపాధి అవకాశాలు, విద్యుత్, నివాస గృహాలు, రహదారులు, వ్యవసాయం మొదలగునవి ఏర్పాటు చేయడం జరిగినదని ఇక ముందు కూడా గిరిజనులకు అభివృద్ధి కొరకు కావలసిన నిధులు ఖర్చు చేయడం జరుగు తుందని ప్రధాన మంత్రి అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి, మహబూబ్ నగర్ కె. జనార్ధన్, జిల్లా ప్రభారి ప్రదీప్ సింగ్, సీనియర్ అసిస్టెంట్ జమీల్, ఎటిడిఓ ఆర్. చిన్యనాయక్ మరియు ఉపాధ్యాయులు, ఏ ఎన్ ఎం లు గిరిజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యకార మహాసభను విజయవంతం చేద్దాం మండల అధ్యక్షుడు గడ్డి కోపుల ఎల్లయ్య



**పెద్దకొత్తపల్లి. సూర్య న్యూస్ :** మండలంలో ప్రపంచ మత్స్యకార దినోత్సవానికి కొల్లాపూర్ పట్టణంలోని రాజాగారి బంగ్లా వద్ద జరగబోయే ప్రపంచ మత్స్యకార దినోత్సవాన్ని విజయవంతం చేయాలని కోరుతూ శనివారం మండలంలో ప్రచార జోరు నెలకొంది.ఫిషరీస్ రాష్ట్ర కార్యదర్శి బయ్య వెంకట స్వామి ఆధ్వర్యంలో మండలంలోని దేవుని తిరుమలాపూర్, వెనచర్ల, నక్కలపల్లి, చంద్రకల్, చిన్నకొత్తపల్లి, యాపట్ల, మారేడు దిన్నె గ్రామాల్లో మత్స్యకారులను ప్రత్యక్షంగా కలిసి దినోత్సవంలో భారీగా పాల్గొనాలని కోరుతూ కమిటీ సభ్యులకు ఆహ్వానాలు అందజేశారు. అనంతరం గ్రామాలలో మత్స్యకారులతో కలిసి జెండ విడుదల చేశారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు గడ్డి కోపుల ఎల్లయ్య, మత్స్య సహకార సంఘం నాయకులతో కలిసి మాట్లాడుతూ సమాజ అభివృద్ధి, హక్కుల పరిరక్షణకు ఈ దినోత్సవం ఒక గొప్ప వేదిక. ప్రతి గ్రామం నుంచి విస్తృతంగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని ఘనవిజయం చేయాలి అని పిలుపునిచ్చారు.ప్రచార కార్యక్రమంలో మత్స్యకార సంఘం జిల్లా నాయకులు భాష మౌని సైదులు, మండల అధ్యక్షుడు గడ్డి కోపుల ఎల్లయ్య, మండల ప్రధాన కార్యదర్శి గట్టు ఆంజనేయులు, ఉపాధ్యక్షుడు బయ్య రాములు, కార్యదర్శి పుట్ట ఆంజనేయులు, పెబ్బేటి రామస్వామి, చిలక పల్లి నాయకులు శంకర్, లింగస్వామి, రాముడు, మాల వెంకటస్వామి, యువ నాయకులు గడ్డి కోపుల శివప్రసాద్, బాల నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఓపెన్ డిగ్రీ కళాశాల తరగతులు ప్రారంభం

**కొల్లాపూర్/కోడేరు, సూర్యన్యూస్:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ డిగ్రీ కళాశాల కొల్లాపూర్ కళాశాల యందు నేటి నుండి తరగతులు ప్రారంభం అవుతున్నాయని కళాశాల ప్రిన్సిపల్ ఉదయ్ కుమార్, కోఆర్డినేటర్ డాక్టర్ రమేష్ తెలిపారు. మొదటి సంవత్సరం, రెండవ సంవత్సరం మరియు మూడవ సంవత్సరం తరగతులు నేటి నుంచి జరుగును. కావున విద్యార్థులు కళాశాలకు ప్రతి ఆదివారం రాగలరనీ వారు తెలిపారు.

## కుక్ పోస్ట్‌కు దరఖాస్తు ఆహ్వానం

**మాగనూర్ సూర్యన్యూస్:** మండలంలోని కస్తుర్భా గాంధీ విద్యాలయంలో అసిస్టెంట్ కుక్ పోస్టుకు దరఖాస్తు స్వీకరిస్తున్నట్లు మండల ఎంఈఓ మురళీధర్ రెడ్డి శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ పోస్ట్ కు స్థానిక మహిళలు మొదటి ప్రాధాన్యత,10 వ తరగతి ఉత్తీర్ణతై ఉండాలన్నారు.ఆసక్తి గల మహిళలు తేదీ 16 ఆదివారం నుంచి 18 మంగళవారం దరఖాస్తు చేసుకోవాలన్నారు.

## అనుమతులను గడువు లోగా మంజూరు చేయాలి

### - జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



**నారాయణపేటజిల్లా ప్రతినిధి సూర్యన్యూస్:** జిల్లాలో ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహిస్తూ టి.జి. ఐపాస్ ద్వారాపరిశ్రమల స్థాపనకు వివిధ శాఖల నుండి మంజూరు చేయవలసిన అనుమతు లను నిబంధనల మేరకు నిర్దేశిత గడువులోగా మంజూరు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు.శనివారం కలెక్టర్ చాంబర్లో పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జిల్లా పరిశ్రమల ప్రోత్సాహక కమిటీ సమావేశానికి హాజరై ఆమె మాట్లాడారు. ఎస్సీ 12, ఎస్ టి 4, పీహెచ్సీ 1 లకు పెట్టుబడి సబ్సిడీ మంజూరు కు డిఐపిసి కమిటీ లో ఆమోదం తెలిపారు.ఈ కార్యక్రమంలో జిఎం లింగేశ్వర్ గౌడ్, ఐ.పి.ఓ.నర్సింగ్ రావు, ఎల్ .డి ఎం విజయ్ కుమార్ సీటిఓ ప్రవీణ్ కుమార్, యం.నరేశ్ అసిస్టెంట్ హైడ్రాలాజిస్ట్,ఎస్సీ కార్పొరేషన్ ఈడీ అబ్దుల్ ఖలీల్ విద్యుత్ ఎస్సీ వెంకటరమణ ఎస్ఆర్ఓ కృష్ణ గౌడ్ సాయి తేజ రెడ్డి ఇరిగేషన్ ఈ ఈ బ్రహ్మానంద , కృష్ణ గౌడ్,డిపిఓ సుధాకర్ రెడ్డి లేబర్ శాఖ తిలక్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధులను గౌరవించడం అందరి బాధ్యత

### - జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి




**మహబూబ్ నగర్, సూర్య ప్రతినిధి:** వృద్ధులను గౌరవించటంలో మనందరం బాధ్యతతో వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. అంతర్జాతీయ వయోవృద్ధుల వారోత్సవాలలో భాగంగా శనివారం స్థానిక స్టేడియం గ్రౌండ్ నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు వృద్ధుల పట్ల వ్యవహరించాల్సిన తీరుపై నిర్వహించిన 'అవగాహన ర్యాలీ' ని కలెక్టర్ పచ్చజెండా ఊపి ప్రారంభించి ప్రసంగించారు. వృద్ధులపట్ల గౌరవంగా, దయతో వ్యవహరించాలని, వారి అవసరాలను అర్థం చేసుకోవాలని, వారి మానసిక స్థితిని గ్రహించి మసలుకోవాలన్నారు. అనంతరం అంబేద్కర్ చౌరస్తా వద్ద వృద్ధుల పట్ల వ్యవహరించాల్సిన ప్రవర్తనపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి ఇందిర, జిల్లా సంక్షేమ అధికారిణి జరీనా బేగం, అదనపు ఎస్పీ రత్నం, జడ్.పి.సి. ఈ.ఓ వెంకట రెడ్డి,జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కె.జనార్దన్, డిఎంహెచ్ఓ కృష్ణ, సీనియర్ సిటిజన్ ఫోరం అధ్యక్షుడు జగపతిరావు, రాజసింహుడు, కోటిరెడ్డి, నాగేంద్రస్వామి, సూర్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలతోనే ఉజ్వల భవిష్యత్తు

### - ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



**కల్వకుర్తి సూర్యన్యూస్:** క్రీడలతోనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని, చిన్ననాటి నుండే విద్యతోపాటు క్రీడల్లో రాణించాలని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. శనివారం కల్వకుర్తి పట్టణంలోని ప్రభుత్వ పాఠశాల క్రీడా మైదానంలో నిర్వహించిన అత్య పత్య క్రీడల ముగింపు కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు, ఈ సందర్భంగా క్రీడాకారులను పరిచయం చేసుకొని టాస్ వేసి క్రీడలను ప్రారంభించారు, అనంతరం గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులను ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు, ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే





మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం క్రీడాకారులను ప్రోత్సహిస్తుందని, క్రీడల్లో రాణించాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు, క్రీడలతోనే మంచి భవిష్యత్తు ఉంటుందని, గ్రామీణ ప్రాంతాల యువత క్రీడలపై ఆసక్తి చూపాలన్నారు, క్రీడాకారులకు ఉన్నత చదువుల్లో వెసులుబాటు ఉంటుందన్నారు, గెలుపొందిన క్రీడాకారులను అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు, మరెన్నో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆయన ఆకాంక్షించారు, ఈ కార్యక్రమంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ మెంబర్ ఠాకూర్ బాలాజీ సింగ్, మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్, పట్టణ అధ్యక్షులు చిమ్ముల శ్రీకాంత్ రెడ్డి, ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు జిల్లెల్ల రాములు, మార్కెట్ చైర్మన్ మనీలా సంజీవ్ యాదవ్, మార్కెట్ డైరెక్టర్ రమకాంత్ రెడ్డి, నాయకులు సురేందర్ రెడ్డి, నిజాముద్దీన్, మేకల శ్రీనివాసులు, దామోదర్ గౌడ్, దున్న భాస్కర్, పడకంటి వెంకటేష్, దున్న సురేష్, తదితరులు ఉన్నారు.

## రాష్ట్రస్థాయి షార్ట్ ఫిలిం పోటీలో ద్వితీయ బహుమతి గెలుచుకున్న పల్లెటూరి కుర్రాళ్లు టీమ్

### - అభినందించిన రాష్ట్ర డిజిపి శివధర్ రెడ్డి, ఎస్పీ శ్రీనివాసరావు





**గద్వాల సూర్యన్యూస్:** పోలీస్ అమరవీరుల దినోత్సవం సందర్భంగా అక్టోబర్ 21 వ తేదీన నిర్వహించిన రాష్ట్రస్థాయి షార్ట్ ఫిలిం పోటీలో జోగులాంబ గద్వాల్ జిల్లాకు చెందిన పల్లెటూరి కుర్రాళ్ళు రూపొందించిన షార్ట్ ఫిల్మ్ రెండవ బహుమతిని సాధించింది. హెల్మెట్ లేకుండా త్రిబుల్ రైడింగ్ చేస్తూ వెళ్లే యువకుల నిర్లక్ష్యం కారణంగా జరిగే ప్రమాదాన్ని చూపిస్తూ రెకమండేషన్లు కాదు, రోడ్డు భద్రతా నియమాలే మీ ప్రాణాలను కాపాడతాయి అనే సందేశాన్ని అందించిన ఈ లఘు చిత్రం రాష్ట్రవ్యాప్తంగా ప్రశంసలు పొందింది. శుక్రవారం 14 నవంబర్ 2025 న హైదరాబాద్ ఎల్బీనగర్ స్టేడియంలో జరిగిన అవార్డు కార్యక్రమంలో తెలంగాణ డిజిపి శివధర్ రెడ్డి చేతుల మీదుగా పల్లెటూరి కుర్రాళ్లు బహుమతిని అందుకున్నారు. ఇట్టి విషయమై జిల్లా ఎస్పీ టీ. శ్రీనివాసరావు ఈ విజయంలో ప్రధాన పాత్ర పోషించిన టీమ్ సభ్యులు ఖదీర్, దేవేందర్, హరిప్రసాద్, రాజు, పరశురా%శీ% లను అభినందించారు. ఈ విజయంతో జోగులాంబ గద్వాల్ జిల్లా రాష్ట్రంలో మరోసారి తన ప్రతిష్టను నిలబెట్టుకుంది.

## వరి కోనుగోలు కేంద్రానికి సద్వినియోగం చేసుకోండి



**మాగనూర్ సూర్యన్యూస్:** మంత్రి వాకిటి శ్రీహరి ఆదేశాల మేరకు శనివారం మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో పిఎసీఎస్ ఆధ్వర్యంలో (మిని) వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. రైతులందరూ దళారులను నమ్మకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాల్లోని విక్రయించి సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసీఎస్ చైర్మన్ వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఆనంద్ గౌడ్ , సీనియర్ నాయకులు శివరాం రెడ్డి, అగ్రికల్చర్ సిబ్బంది, రైతులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

వనపర్తి జిల్లా :
వనపర్తి రూరల్, పెద్దమందడి,
కొత్తకోట, కొత్తకోట రూరల్ పాన్‌గల్,
ఖిల్లఘణపురం, వీపనగండ్ల

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
9959592912